ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 28, సెప్టెంబర్ 2024 16 పేజీలు

## ఘనంగా రామయ్య కళ్యాణం



16లో..






# ఏదులాపురం @ మున్సిపాలిటీ

- మున్సిపాలిటీగా రూపుదిద్దుకోనున్న ఏదులాపురం
- ఖమ్మం రూరల్ మండలాన్ని విభజించి ఏర్పాటు
- ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు
- 12 పంచాయతీలతో నూతన మున్సిపాలిటీ ఆవిర్భావం
- ఫలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యూహం
- అక్టోబర్ మొదటి వారంలో మున్సిపాలిటీ ఏర్పాటు దిశగా ఆమోద ముద్ర

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లాలో నూతన మున్సిపాలిటీ దిశగా ఏదులాపురం అడుగుపడింది. పాలేరు. నియోజకవర్గ పరిధిలో ఖమ్మం రూరల్ మండలం కలదు. ఈ మండలంలో మొత్తం 28 గ్రామ పంచాయతీలు కలవు రూరల్ మండలాన్ని విభజించి 12 గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మాల్‌ఖాన్ శుక్రవారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. భౌగోళికంగా ఖమ్మం నగరానికి సరిహద్దున ఉన్న రూరల్ మండలాన్ని అభివృద్ధి దిశగా మరింత తీసుకువెళ్లాలనే లక్ష్యంతో కసరత్తు జరుగుతుంది. మండలంలోని 12 గ్రామపంచాయతీలను మున్సిపాలీటీలో విలీనం చేయగా మిగిలిన 16 పంచాయతీలు రూరల్ మండలంగా కార్యకలాపాలు కొనసాగనున్నాయి.



2లో..



# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బొమ్మ బొరుసు లాంటివి

మంత్రి పొంగులేటి పై ఈడి రైట్స్ చట్టం తన పని తాను చేసుకుంటుంది

విలేకరుల సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

ఖమ్మం, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బొమ్మబొరుసు లాంటివని గత ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేసి,ఎన్నికల్లో అడ్డదిడ్డమైన హామీలను ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలు విస్మరించాయని మెదక్ బిజేపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. ఖమ్మంలోని శ్రీశ్రీహోటల్ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్‌షాపులు తొలగిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని, గత ప్రభుత్వం ఇచ్చిన పాత మెమోనే కంటిన్యూషన్‌గా ఇప్పుడు మెమో అమలు చేస్తున్నారని బార్‌షాపులలో ఒంటిగంట వరకు తాగుడు విధానం ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయన్నారు.

2లో..



# తప్పుల కుప్పలు..!

2లో..

- ఇంకా 3010 మందికి పైగా అందని సాయం
- మళ్లీ సర్వే చేస్తున్న అధికారులు
- మంత్రుల స్థాయి సమీక్షతోనే సమస్యకు పరిష్కారం

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:
మున్నేరు ముంపు బాధితుల్లో ప్రభుత్వ సహాయం పొందని బాధితుల బాధలు ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. దాదాపు 3010వేలకు పైగా బాధితులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన 16,500 సాయం అందలేదు. మొత్త ఖమ్మం వరద బాధితులు సుమారు 12వేల ఐదు వందలకు పైగా తమ పేర్లు నమోదు చేసుకున్నారు. వారిలో జాబితా ప్రకారం అర్హత కల్గిన 9700 వందల మంది వరకు సుమారుగా ప్రభుత్వం 6500 చొప్పున తక్షణ సహాయం కింద అందజేసింది.

# మహనీయుల నుంచి విలువలను నేర్చుకోవాలి



2లో..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్
- కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం,ప్రభాతవార్త: మహనీయుల జీవితాల నుంచి వారు పాటించిన విలువలను యువత నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపుజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్,అదనపు కలెక్టర్‌లు డా.పి.శ్రీజ, డి.మధుసూదన్ నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# తప్పుల కుప్పలు...!

(మొదటి పేజీ తరువాయి..)

కానీ పేర్లు, ఇంటి నెంబర్లు, ఒకే ఇంట్లో ఎక్కువ మంది పేర్లు రాశారని అటువంటి కారణాలతో సుమారుగా 3వేలకు పైగా బాధితులకు ప్రభుత్వం సహాయం అందజేయలేదు. దీంతో ఆ 3010 మంది కార్పొరేషన్ చుట్టూ దాదాపు ఇప్పటి వరకు ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు. కానీ వారి సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వం అధికారులు పేర్లు నమోదు చేసుకున్న సందర్భంలో ఆయా ఇళ్లల్లో లేని వారు ఇతర గ్రామాలకు వెళ్లి మళ్లీ తిరిగి వచ్చినవారు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. జాబితా సేకరణ సమయంలో జరిగిన పొరపాట్లు కారణంగా లబ్ధి పొందని బాధితులు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగాల్లోకి వెళ్లి తిరిగి మళ్లీ తమ వివరాలను సవివరంగా రాయించుకున్నారు. అధికారులు అడిగిన ఆధారాలన్నింటినీ సమర్పించారు. అయినప్పటికి ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసి రెడీగా ఉంచిన నిధులు ఆయా లబ్దిదారుల చేతికి రావడం కష్టంగా మారింది. ఇటీవల రెండు, మూడు వందల మంది కలెక్టర్ గ్రీవెన్స్‌కు వెళ్లి కూడా తమ గూడు వెళ్లబోసుకున్నారు. కలెక్టర్ సైతం మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చి త్వరగా వారి సమస్య తీర్చాలని సూచించి ఊరుకున్నారు. కార్పొరేషన్ చుట్టూ తిరుగుతున్న లబ్దిదారుల్లో కొందరికి ఆగ్రహం కట్టలు తెంచుకొని రెండు రోజుల క్రితం కార్పొరేషన్ సిబ్బందిపై తిరగబడే ప్రయత్నం కూడా జరిగింది.

**– తాకిడి తట్టుకోలేక మళ్లీ సర్వే –**

ఇదిలా ఉంటే కార్పొరేషన్ అధికారులు తాజాగా ఓ కొత్త నిర్ణయం చేశారు. అదేమంటే జాబితా నమోదులో తప్పులు జరిగిన లేదా జాబితాలో నమోదు కాని లబ్దిదారులందరికీ సంబంధించిన వివరాలను వారి ఇండ్లకు వెళ్లి సేకరించే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అధికారులకు అవసరమైన ఆధారాలన్నిటినీ కార్పొరేషన్ కార్యాలయానికి ఒకటికి నాలుగు సార్లు తిరిగి తమ వివరాలు సమర్పిస్తే, మళ్లీ ఇండ్లకు వచ్చి అవే ఆధారాలను అడిగి రాసుకునే ప్రయత్నంపై కొందరు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేషన్‌పై బాధితులు తాకిడి తట్టుకోలేక రూట్ మార్చి మళ్లీ ఈ కొత్త కథనానికి తెర లేపారా అనే అనుమానాలను బాధితులు వ్యక్తం చేస్తున్నారు. అయితే వివరాలు సేకరించాలని నిర్ణయం కార్పొరేషన్ అధికారులది కాదు జిల్లా కలెక్టర్ రెండు టీంలను ఏర్పాటు చేసి మిగిలిపోయిన బాధితుల వివరాలను సర్వే చేయాలని ఆదేశించినందునే తాము చేస్తున్నామని కార్పొరేషన్ వర్గాలు తెలిపాయి.

**– మంత్రుల స్థాయిలో సమీక్షించి ఓ నిర్ణయం తీసుకుంటేనే పరిష్కారం –**

ఈ మిగిలిన 3010 మంది బాధితులకు సహాయం అందాలంటే జాబితా ప్రకారం తప్పులన్నీ సరి చేసుకుంటూ పోవడం కాకుండా మంత్రుల స్థాయిలో ఉన్నత సమీక్ష జరిగి కొందరు అనహర్వులు ఉన్నప్పటికిని సమీక్షించి ఒక ఒక నిర్ణయం చేస్తే తప్ప ఈ బాధితులకు ఇప్పట్లో న్యాయం జరగదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అలా కాకుండా జిల్లా మంత్రులు ముగ్గురు నిత్యం అధికారులతో ఆరా తీసిన ఆదేశాలు జారీ చేసిన సాంకేతికంగా జాబితాలో తప్పులు సరి చేయకుండా లబ్దిదారులకు డబ్బు చేరే అవకాశం లేదని వేరే చెప్పనక్కరలేదు.

**మున్నేరు బాధితుల విషయంలో ప్రభుత్వ స్పందన అభినందనీయం –**

మున్నేరు బాధితుల ఆదుకునే అంశంలో ప్రభుత్వ స్పందనను ప్రజలు అభినందిస్తున్నారు. ముగ్గురు మంత్రులు కూడా వేగంగా స్పందించి ఆదుకునే ప్రయత్నం చేశారు. అదే స్థాయిలో జిల్లా కలెక్టర్‌తో సహా మున్సిపల్ సిబ్బంది ఇతర అధికారులంతా రాత్రి పగలు కష్టపడి తక్కువ కాలంలోనే బాధితులను ఆదుకునే దాంట్లో ప్రత్యేకంగా కృషి చేశారని చెప్పవచ్చు. అయితే జాబితాలో తప్పుల వలన ఇతర సాంకేతిక కారణాల వలన ఆగిన కొద్ది మంది బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారనే అపవాదు రాకుండా వారికి సహాయ అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మహనీయుల నుంచి విలువలను నేర్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ, సమాజంలో ఆశించిన మార్పుకోసం, ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చి కూడా గొప్ప ఆలోచనతో కొండా లక్ష్మణ్ బాపూజీ పనిచేశారన్నారు. సమాజంలో ఆశించిన మార్పు తీసుకుని రావాలంటే గట్టి ఆలోచన, మంచి మనసు కావాలన్నారు. ప్రతి సంవత్సరం మహనీయుల జయంతి వేడుకల నిర్వహణ ద్వారా యువకులు వారి జీవితం నుంచి చాలా నేర్చుకోవాలన్నారు. మనం ఆశించిన మార్పుకోసం ఎన్ని కష్టాలు వచ్చిన దృడంగా ఉండి సాధించాలని చేసి చూపించిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తన జీవితంలో క్విట్ ఇండియా పోరాటం, హైదరాబాద్ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని, ఇది ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు.

40సంవత్సరాల పాటు ఎన్నికష్టాలు వచ్చిన పోరాటాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ విడిచి పెట్టలేదని, ఆయన జీవితం నుంచి నేటి యువత ఓపికను నేర్చుకోవాలన్నారు. జీవితంలో విజయం మనకు ఒకరోజు, రెండు రోజుల్లో రాదని, ఓపికతో కష్టపడి సాధించిన ఫలితాలే శాశ్వతంగా నిలిచిపోతాయని కలెక్టర్ తెలిపారు. మహనీయులు అందించిన విలువలు ప్రతిరోజు స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వంటి వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని, తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితాంతం చిత్తశుద్ధితో పోరాటం సాగించారని, ఆ లక్షణాన్ని మనమంతా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి,



బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాసబాబు, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్, ఖమ్మంనియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెండెం జనార్ధన్, బండారు శ్రీను, బిసి సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రాంమూర్తి, ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీను, రిటైర్డ్ ఉద్యోగ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, పిల్లలమర్రి కొండలరావు, జిల్లా కోశాధికారి గుడ్ల వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీను, యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు టి.సంపత్‌కుమార్, చందా వీరభద్రం, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఇందుమూరి సంధ్యారాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రలో భాగమే ఈడీ సోదాలు

**నియోజకవర్గ యువజన నేత ఎడమ కంటి**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సంబంధించిన 16 చోట్ల ఈడీ దాడులు చేయడం రాజకీయ కుట్రలో భాగమేనని పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు యడమకంటి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి హేయమైన దుశ్చర్యలను స్వాగతించమని, గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో గుట్టలకు గుట్టలు త్రవ్వి అక్రమ మార్గంలో వందల కోట్లు గడించిన నేతలపై ఇంత వరకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో, ఈ అవినీతి తిమింగలాలను తెరవెనుక కాపాడుకున్న అదృశ్య శక్తులు ఎవరో త్వరలోనే తేట తెల్లమవుతుందని ఆరోపించారు.

ప్రజానాయకుడు పొంగులేటి శ్రీనన్నను టార్గెట్ చేసి సాధించేదేమి ఉండదని, ఇందట బీఆర్ఎస్, బీజేపీ ఆడుతున్న కుట్రలో భాగమేనని, ఇటువంటి దుశ్చర్యలను సహించబోమని, ఇటువంటి కుట్రపూరిత పరిణామాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## పర్యాటకంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**చర్ల, ప్రభాతవార్త :**

ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల నందు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుని జిల్లా ఇంటర్ విద్యావిభాగం భద్రాద్రి జిల్లా వారి సౌజన్యంతో కళాశాలలోని విద్యార్థులకు పర్యాటకంపై వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ మాట్లాడుతూ .. పర్యాటక రంగంలో ఆకాశమే హద్దుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని అందించుకోవచడానికి విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో భాష చరిత్ర సంస్కృతి జాగ్రఫీ సామాజిక రాజకీయ విషయాలు వంటి అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని, టూరిజం కోర్సును చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని, ప్రస్తుత పర్యాటక రంగ పరిస్థితులలో మన దేశంలో మెడికల్ టూరిజం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్నదని, దీనిపరంగా కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా కలవని, కాబట్టి విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టూరిజం అండ్ హస్పిటాలిటీ అధ్యాపకులు కే.ప్రభాకర్, బీ.రమేష్, ఇతర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏదులాపురం @ మున్సిపాలిటీ

(మొదటి పేజీ తరువాయి..)

గత కొంతకాలంగా పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పలుదఫాలుగా రాష్ట్ర స్థాయిలో మున్సిపల్ శాఖ, జిల్లా స్థాయిలో కలెక్టర్‌తో సమన్వయం చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు నూతన మున్సిపాలిటీ ఆవిర్భావానికి అంకురార్పణ ఏర్పడింది. దీంతో మంత్రి ఆదేశాలు పురస్కరించుకొని కలెక్టర్ పంపిననివేదిక ఆధారంగా పొంగులేటి వ్యూహం ఫలించనుంది. కలెక్టర్ పంపిన ప్రతిపాదన జాబితాలో కొత్త మున్సిపాలిటీలో చిన్న వెంకటగిరి, బారుగూడెం, ఏదులాపురం, గొల్లగూడెం, గుదిమళ్ల, ముత్తగూడెం, పెద్దతండా, రెడ్డిపల్లి (పల్లెగుడెం), పోలేపల్లి (జిపిలోని 7 కాలనీలు), గుర్రాలపాడు, మద్దులపల్లి ,తెల్దారుపల్లి గ్రామాలను ఈ మున్సిపాలిటీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లింది. ఈ మేరకు ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామపంచాయతీని సమీపంలోని 12 గ్రామాలను మున్సిపాలిటీగా గుర్తిస్తూ అక్టోబర్ మొదటి వారంలో ఏర్పాటు దిశగా ఆమోద ముద్ర పడనుంది. రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ 12 గ్రామ పంచాయతీలతో కలిపి ఏదులాపురం మున్సిపాలిటీ కానున్నడంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బొమ్మ బొరుసు లాంటివి

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణలో యువకులు తాగి దారి తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఈడి రైడ్స్ చట్టం తన పని తాను చేసుకొనిపోతుందన్నారు. ఈ దాడులకు బిజేపికి సంబంధం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బిజేపి రాష్ట్ర నాయకులు కనమర్లపూడి ఉపేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, నున్నరవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, ఖమ్మం ఆసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కళ్లెం విజయరెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి, అనిత, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం హై స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో సూదిరెడ్డి ఆదిలక్ష్మమ్మ నాగిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షతన ఐటీసీ వాష్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై శుక్రవారం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు స్వచ్ఛతహీ సేవా పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐటీసీ ప్రతినిధి వెంకట్ విద్యార్థులతో మాట్లాడుతూ ... విద్యార్థులు ప్రతి రోజు కనీస వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని, తడి, పొడి చెత్త క్రమపద్ధతిలో వేరు చేసుకోవాలని అనంతరం విద్యార్థులకు చేతులు కడుక్కోవడంలో నేర్చుకోవాల్సిన నైపుణ్యాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో ఐటీసీ వాష్ సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**


మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.జమలారెడ్డి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణకు దారి చూపిన దివిటీ వంటి వారని, నిజాం పాలకుల గుండెల్లో నిప్పు కనికని, నిరంకుశత్వ పాలనకు తనదైన శైలిలో పోరాడిన తెలంగాణ ఉద్యమ యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు బి.రవీంద్రబాబు, సీనియర్ సహాయకులు జి.రఘుకుమార్, సిబ్బంది జి.శ్రీనివాస్, బి.వంశీకృష్ణ, టైపిస్ట్ మాధవి, విద్యా శాఖ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పంచాయతీ కంప్యూటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'దేవర' అభిమానుల బీభత్సం

**- సాంకేతిక సమస్యతో సినిమా ఆలస్యమైందని ఆగ్రహం**
**- వెంకటేశ్వర థియేటర్‌లో ఫర్నీచర్ ధ్వంసం**

పాల్వంచ క్రైం, - ప్రభాతవార్త: తమ అభిమాన హీరో జూనియర్ ఎన్‌టీఆర్ దేవర సినిమా తొలిరోజు బెనిఫిట్ షో కోసం అని





శుక్రవారం ఉదయం 5 గంటలకే అభిమానులు క్యూ కట్టారు. పాల్వంచలోని వెంకటేశ్వర థియేటర్‌లో బెనిఫిట్ షో 5.30 గంటలకు మొదలు పెట్టాల్సి ఉండగా సాంకేతిక సమస్యతో గంటసేపు ఆలస్యమైంది. దీంతో అభిమానులంతా ఆగ్రహించారు. తామంతా ఎప్పటినుంచి వేచి ఉంటే ఆలస్యం చేస్తారా... తమ అభిమాన హీరో సినిమాను చూసేందుకు వెయిట్ చేస్తుంటే మీరు ఎందుకు ఇలా చేస్తున్నారంటూ తిరగబడ్డారు. వెంటనే వారంతా



థియేటర్ కిటికీలు, అద్దాలు, మిగిలిన ఫర్నీచర్‌తో పాటు క్యాంటీన్‌లోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తినష్టం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు థియేటర్‌కు చేరుకొని అభిమానులను సముదాయించారు. ఆ తర్వాత వారంతా సినిమాను తిలకించారు. ఈ సంఘటనపై థియేటర్ నిర్వాహకులు ఇందుకు కారకులైన వారిపై ఫిర్యాదు చేశారు.

## లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త: జిల్లాలో లోప పోషణ నివారణకు వైద్య శాఖ సమన్వయంతో క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించి పోషణ లోపం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమశాఖకు ఒకరోజు



శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతీ నెలా మొదటి వారంలో అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో నమోదైన గర్భిణీలు, పిల్లల ఎత్తు బరువులు తూచి వారి ఆరోగ్య స్థితిగతులపై వైద్యశాఖ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటి తోటలు ఏర్పాటు చేసి ఆర్గానిక్‌గా లభించే పౌష్టికాహారాలపై గ్రామస్థాయిలో అవగాహన పెంచి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా సంక్షేమాధికారి విజేత, డీఐవో బాలాజీ, మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవోలు , సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనలో బాపూజీ ముఖ్యపాత్ర పోషించారు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్**



కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త: తెలంగాణ స్వరాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ 109వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరిపంచారు. స్వాతంత్య్ర సమరయోధుడుగా, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన ముఖ్య పాత్ర పోషించారని, వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు., 1969 సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలకపాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఎల్‌డీఎం రామిరెడ్డి, మహిళా శిశు సంక్షేమాధికారి వేల్పుల విజేత, కలెక్టరేట్ ఏవో రమాదేవి, బీసీ సంఘం నాయకులు కొదుమూరి సత్యనారాయణ, మోత్కూరి ధర్మారావు, చిప్పా శ్రీనివాసరావు, గుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయంలో బాపూజీ జయంతి

**- పాల్గొన్న డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్‌రెడ్డి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త: సింగరేణి ప్రధాన కార్యాలయం హెచ్‌ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పా వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ తొలి, మలితరం ఉద్యమ నేత, స్వాతంత్య్ర సమరయోధుడైన బాపూజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. పాత తరం నాయకులు స్వాతంత్య్రం కోసం వారు ఏ విధంగా పోరాటం చేశారో ఈ తరం



వారికి తెలియాలనే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. మారుమూల పల్లెల్లో జన్మించిన ఆయన రాష్ట్రం కోసం ఆ రోజుల్లో బీజం నాటి ముందుకు తీసుకెళ్లిన స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నుంచి రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ నుంచి పీతాంబర రావు, సీఎంవోఏఐ అధ్యక్షుడు విజయ భాస్కర్‌రెడ్డి, కార్పోరేట్ వివిధ విభాగాల జీఎంలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యాపారి ఐపి దాఖలు

ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన తోడేటి వెంకన్న ఖమ్మం సబ్ కోర్టులో 81లక్షల నలభై వేల రూపాయలకు దివాల పిటిషన్ వేశారు. కేసు వివరాలు దివాళదారు ఆటోనడుపుతూ జీవనం సాగిస్తూ, దానితో పాటు గ్రామగ్రామానికి వెళ్లి బట్టలు వ్యాపారం చేస్తూ ఉండేవాడు. దానితో పాటు రియల్ ఎస్టేట్, చేసేవాడని అదే గ్రామానికి చెందిన వారి దగ్గర అధిక వడ్డీలకు అప్పు చేశారు. ఈ లోపు 2020వ సంవత్సరంలో కోవిడ్ రావటం వలన వ్యాపార నడవకపోవడం వల్ల అప్పుల వారు ఒత్తిడి చేయడం, దివాళాదారుకి గుండె ఆపరేషన్ జరగటం, ఆరోగ్యం సరిగా లేకపోవడం అప్పుల వారి ఒత్తిడికి తట్టుకోలేక తమ న్యాయవాది ద్వారా కోర్టులో దివాలా పిటిషన్ దాఖలు చేశారు.

## మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు


**- స్వాతి, రవిలు చెప్పిన ఆరోపణలు అవాస్తవం**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:



తప్పుడు పత్రాలు చూపించి మీడియాను, పత్రికను, విలేఖరులను తప్పుదోవ పట్టించి మాపై ఆరోపణలు చేసిన బానోత్ రవి, స్వాతి, రుక్కిలు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను తాము ఖండిస్తున్నామని భూక్యా కళ అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్ వేదికగా గురువారం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఈ ముగ్గురు మాపై తప్పుడు అభియోగాన్ని మోపుతున్నారని, ఇందిరాకాలనీలోని ఇల్లు మేము కబ్జా చేశామని చెప్పడం సరికాదన్నారు. ఇందిరాకాలనీని ప్రభుత్వం వారు ప్రతీ ఒక్క ఇల్లుకు 110 గజాలు మాత్రమే ఇచ్చారని, ఇతనికి 112 గజాలు అదనంగా ఎలా రిజిస్ట్రేషన్ అయిందని ఆమె ప్రశ్నించారు. రవి, స్వాతిలు భూక్యా బుజ్జికి సంబంధించిన ఇల్లు ఇంటి నంబర్ 20-1-88 ఇల్లు కొన్నారని, మా ఇంటి నంబర్ 20-1-88 ఈ ఇల్లు వాళ్లకి ఎటువంటి విధమైన సంబంధం లేదని, ఇది కూడా అవాస్తవమేనని, కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొని వచ్చానని అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని చెప్పడం సరికాదని అన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేలి లేదని, తక్షణమే మాపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నామని, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు.

## లారీను ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెలర్ బస్సు



పెనుబల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని సీతారామపురం గ్రామం వద్ద శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఉల్లిపాయ లోడుతో సత్తుపల్లి వైపు వెళుతున్న లారీను ఏలూరు వైపు వెళుతున్న కెవిఆర్ ప్రైవేట్ ట్రావెలర్ బసున ఢీకొనడంతో బస్సులో ఉన్న 13 మంది ప్రయాణీకులకు గాయాలు కాగా వీరిని చికిత్స నిమిత్తం పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఓ చిన్నారి సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన ,తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వాతంత్య్ర సమర యోధులు మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని కామేపల్లి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లైబ్రేరియన్ ఎస్.లలితకుమారి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.లక్ష్మణ్ బాపూజీ నికార సైన తెలంగాణ వాది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్, పాఠకులు, గ్రామస్తులు, యువజనులు, మహిళలు, మిషన్ భగీరథ సిబ్బంది చల్లా లక్ష్మయ్య, కనకరావు విజయ్, కనకరావు సంపత్, స్థానికులు జర్పుల రమేష్, తులసి, మూతి ముత్తయ్య, మంచాల నాగులు తదితరులు పాల్గొన్నారు.




# వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగులసంఘం భద్రాచలం శాఖ అధ్యక్షుడు జీ.భూషణ్‌రావు ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ మనోధైర్యం పిల్లల బాధ్యత, పోలీసుల సత్వర సహకారం, సమాజ సహకారాలు తెలిపే నినాదాలతో ప్లకార్డులను ప్రదర్శిస్తూ యూనియన్ భవనం నుంచి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కమిటీ సభ్యులు ఎం.ఏ.ఖాదర్, వై.రాంచందర్‌రావు, ఎస్.హనుమంతరావు, జీ.తులసీదాసు, సీ.హెచ్.నరసింహులు, శేఖర్, చారి, భిక్షంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కుల వ్యవస్థ నిర్మూలనకై పోరాడుదాం

## -సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

సమాజ అభివృద్ధి క్రమంలో వృత్తులు ఆధారంగా ఏర్పడిన వర్ణం కాలక్రమంలో కులంఆ గణిభవించిందని, దీనిని దోపిడి పాలకవర్గాలు పెంచి పోషిస్తున్నాయని, ఇది ప్రజలను గౌరవప్రదంగా, సమానంగా బ్రతకనివ్వడం లేదని, కావున ఈ కుల వ్యవస్థను రూపుమాపాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు కెచ్చెల రంగారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీలో జరిగిన కార్యకర్తల సత్యసోదక్ సమాజ్ సంస్థ యొక్క అవగాహన సదస్సు సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. దేశంలో ఫ్యూడల్ వ్యవస్థ అమలువుతున్న కాలంలో అవమానాలను ఎదుర్కొన్న జ్యోతిరావుఫూలే, సావిత్రిభాయ్ వంటి వారు 1873 సెప్టెంబర్ 24న సత్య సోదక్ సమాజం ఏర్పాటు చేసి కుల నిర్మూలనకు కృషి చేశారని, ముఖ్యంగా దళిత కులాల విద్యాభివృద్ధికి కోసం విజ్ఞాన అభివృద్ధి కోసం కృషి చేశారని అంటరానితనాన్ని వ్యతిరేకించారని రంగారెడ్డి కొనియాడారు. బీ.ఆర్.అంబేద్కర్ కూడా వీరినే ఆదర్శంగా తీసుకున్నారని, కానీ రాను రాను ముఖ్యంగా కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న హిందూత్వ విధానాలు, సనాతన మనుధర్మ శాస్త్ర విధానాలు బలహీనపడుతున్న కులవ్యవస్థకు దాని పాత పద్దతులను పెంచి పోషిస్తున్నాయని విమర్శించారు. ఫలితంగా కులం రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. కెచ్చెల కల్పన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు మునిగెల మహేశ్వరి, కార్యదర్శి కొండా భవాని, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ప్రశాంత్, మహిళా సంఘం నాయకురాళ్ళు శాంతక్క, కాల్వకుమారి, కృష్ణవేణి, స్వాతి, సయమ్మ, శారద, సత్యవతి, నాగన్న, కోటేశ్వరమ్మ, లక్ష్మి, సత్యవతి, షకీరా రేవతి, సుహాసిని, రామ తదితరులు పాల్గొన్నారు.



# ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



స్థానిక గ్రామపంచాయతీ కార్మికులు జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎం.బీ. నర్సారెడ్డి మాట్లాడుతూ .. సెప్టెంబర్ 28న జరిగే కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ కాంట్రాక్ట్ వర్కర్స్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, అర్హులైన వారందరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అర్హులైన కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని మహిళా కార్మికుల రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, తదితర డిమాండ్‌లతో జరిగే కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్.నాగరాజు, అజయ్‌కుమార్, రాయల రాములు, కాపుల రవి, శ్రీను, రాయల సాయి, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈవో టీ.రమకు సన్మానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశా లలో ప్రధానోపాద్యాయురాలిగా పనిచేస్తున్న తోటమళ్ళ రమ గురువారం మండల విద్యాశాఖాది . కారిగా బాధ్యతలు చేపట్టినందున ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, పలువురు ఉపాధ్యాయ, విద్యార్థి సంఘ నాయకులు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గిరిజన ప్రాంతంలో ఉన్న బడుగు, బలహీన విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను అందించడం కోసం మండల విద్యాశాఖ అదికారి టీ.రమ కృషిచేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



స్థానిక టీఎన్‌జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహాం ావు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమకారుడని, వారి సేవలు యావత్ తెలంగాణ మరవలేనివని కొనియాడారు. అనంతరం ప్రధాన కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ .. తొలితరం తెలంగాణ ఉద్యమకారుల్లో అగ్రగన్యుడని యావత్ జీవితాంతం తెలంగాణ కోసమే అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి, రాజకీయ చతురతుడని, ఆ రోజుల్లోనే రజాకారులపై యుద్ధం ప్రకటించిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ట్రెజరర్ పడిగ నరసింమారావు, అపర్ణ, గాందీ, లింగమూర్తి, అంజిబాబు, హరిబాబు, కందిరాజు, పాల్గొన్నారు.

# ఫారెస్టు ఉద్యోగులపై జరిగిన దాడికి టీఎన్‌జీవోస్ ఖండన

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::*

ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో అక్రమంగా కొందరు యంత్రాన్ని ఉపయోగించి భూమిని చదును చేస్తుంటే అడ్డుకున్న అక్కడి ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ వినోద్‌కుమార్, ఫారెస్టు గార్డ్ శరత్‌చంద్రలను ఇనుపరాడ్లతో విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరచడాన్ని టీఎన్‌జీవోస్ భద్రాచలం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులకు ఎటువంటి ప్రాణాపాయం జరిగిన ఉద్యోగుల పక్షాన రాష్ట్ర స్థాయిలో తీవ్రంగా ప్రతిస్పందిస్తామని తెలుపుతూ, ఉద్యోగస్తులు, తమ విధులు సక్రమంగా నిర్వహించడానికి వారికి తగిన సౌకర్యంతో పాటు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని, ఇటువంటి ఘటన మరలా పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ప్రాజెక్టు ఏ కుట్రలో భాగమే ఈడీ సోదాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇండ్లపై ఈడీ దాడులు రాజకీయ కుట్రలో భాగమేనని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొంగులేటి వీరాభిమాని తోట రమేష్ దుయ్యబట్టారు. ఈడీ దాడులను శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఖండిస్తూ గత పదేండ్ల టీఆర్ఎస్ పాలనలో అక్రమ మార్గంలో వందలాది కోట్లు సంపాదించిన నేతలపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని, పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై బీఆర్ఎస్, బీజేపీ ఆడుతున్న కుట్రలో భాగమే ఈ దాడులని ఆయన ఖండించారు.

# ఏజీహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలలో తహసిల్దార్ తనిఖీలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి 1 ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ శుక్రవారం అకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల వివరాలు, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొందరు ఉపాధ్యాయులు విధులకు రాకపోవడంపై ప్రశ్నించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ .. ఆశ్రమ పాఠశాలలో విద్యా, మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలోని స్టోర్ రూంను పరిశీలించి కింద ఉన్న వస్తువులను బల్లలపై శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించి స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించారు. వంటశాఖ, ఆర్వో డ్రింకింగ్ వాటర్‌ప్లాంట్‌ను పరిశీలించి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని శుభ్రంగా ఉంచి విద్యార్థులకు శుభ్రమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలో తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గురించి జ్ఞప్తిక చేసుకున్నారు. గిర్ధావర్‌లు కల్లూరి వెంకటేశ్వర్లు, నర్సింహారావు, పలువురు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేస్తులం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంద్రగొడ్డలిపల్లి గ్రామానికి చెందిన మేడిజర్ల సీతకి రూ.8వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబ దయనీయ పరిస్థితి నేస్తం ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, సభ్యులు అవుల నాగార్జున, జింకల రాంగోపాల్ రెడ్డి, సంకా సురేష్, డి.బాలనారాయణరెడ్డి, స్థానిక గ్రామస్తులు బర్ల ప్రభాకర్, పొందు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించాలి

**- వాటి ప్రాముఖ్యతను తెలియజేయాలి**

**- ఎమ్మెల్యే జారె, కలెక్టర్ పాటిల్**

*చంద్రుగొండ, ~- ప్రభాతవార్త:*

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పర్యాటక ప్రంతాలపై అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని క్రీడా సంఘాల అసోసియేషన్ సెక్రటరీలు, క్రీడాకారులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో గెలుపొందిన యువ కళాకారులను చంద్రుగొండ మండలం బెండాలపాడు అటవీ ప్రాంతం కనకగిరి గుట్టల విహారయాత్ర సందర్భంగా శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ విహారయాత్రలో రెండు బస్సుల్లో సుమారు వంద మందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యువత సమయం ఉన్నప్పుడు జిల్లాలోని ఉన్న పర్యాటక ప్రాంతాలకు ఎక్కువగా వెళ్లి వాటి యొక్క గొప్పతనాన్ని అందరికీ తెలియజేయడం






ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని, అలాగే బెండలపాడు అటవీ ప్రాంతం, కనకగిరి గుట్టల వంటి ప్రకృతి ప్రదేశాలకు వెళ్లి ఆహ్లాదకరంగా గడిపి ఆ ప్రాంతం యొక్క గొప్పతనం అందరికీ తెలియజేయాలని, అదే విధంగా అలాంటి ప్రదేశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు గిరిజన మహిళలు గ్రామ పొలిమేరలో పుష్పగుచ్చాలు ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు. రోడ్డు వెంట పూలు చల్లుతూ డప్పులు, డీజేలతో గిరిజన సాంగ్స్, కృత తరహా పాటలకు గిరిజన మహిళలతో పాటు ఎమ్మెల్యే స్టెప్పులేశారు. మరింత ఉత్సాహంతో మహిళలు స్టెప్పులేస్తూ ఊరేగింపుతో బెండాలపాడు గ్రామ శివారు బ్యాంబో వద్దకు వెళ్లిన ఆయన ముందుగా పర్యాటక ప్రాంతాన్ని సందర్శించడానికి వచ్చిన యువతకు బాంబులోనే వివిధ రకాలుగా వెదురుతో తయారు చేరసిన ఈ వాటిని పరిశీలించారు. యువత, క్రీడాకారులతో కలిసి ఈ ప్రాంతాన్ని సందర్శించడం ఆనందంగా ఉందని, ఈ జిల్లాలో పర్యాటక ప్రదేశాలను బాగా అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొని వచ్చి బెండాలపాడు కనకగిరి గుట్టల ప్రాంతంను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు., ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, జిల్లా ప్లానింగ్ అధికారి, చంద్రుగొండ స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో అశోక్, ఫారెస్టు, ఎఫ్ఆర్‌వో ఎల్లయ్య, ఎస్సై గంజి స్వప్న, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వనజ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌లు పూర్ణచందర్, అథ్లెటిక్ సెక్రటరీ మహిధర్, బాకినసంగ్ సెక్రటరీ రమేష్, కరాటే సెక్రటరీ శ్రీధర్, హాకీ కోచ్ ఇమాం, ఆర్చరీ కోచ్ కల్యాణ్‌లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## 497 మంది గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ



*చంద్రుగొండ, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*

జిల్లాలోని 481 పంచాయతీలకు 497 మంది గ్రామ మంచినీటి సహాయకులను గుర్తించి వారికి నాలుగు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం నుంచి గ్రామ మంచినీటి సహాయకులకు ప్రారంభమైన శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చిన్న పంచాయతీకి ఎవరినీ, పెద్ద పంచాయతీలకు ఇద్దరు ముగ్గుర్ని నియమించి వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పంచాయతీల్లో తలెత్తే చిన్న చిన్న మరమ్మతులను స్థానికంగానే చేసుకునేందుకు ఈ సహాయకుల ఉపయోగపడ్తారని అన్నారు. వీరికి చేతిపంపుల మరమ్మతులు, పంపుసెట్లు, ప్యానల్ బోర్డుల రిపేరు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులు, నీటి నాణ్యత, ప్రమాణాలపై మంచినీటి బాండాగారాల పరిశుభ్రతలపై మంచినీటి సహాయకులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ శివయ్య, ఎంపీడీవో అశోక్, ఏఈలు హరికృష్ణ, సాయికృష్ణలు పాల్గొన్నారు.

## ఉత్తమ విచారణ అధికారిగా ఏఎస్సై తిరుపతిరావు

*జూలూరుపాడు, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*



స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై తిరుపతిరావు రాష్ట్రస్థాయిలో ఉత్తమ విచారణ అధికారిగా ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర డీపీజీ చేతుల మీదుగా బెస్ట్ ఎంక్వైరీ అధికారిగా అవార్డు అందుకున్నారు. ఈ అవార్డుకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదుగురిని మాత్రమే ఎంపిక చేస్తారు. విచారణలో ప్రతిభను చాటుకొని వీరిలో ఒకరిగా నిలిచారు. ఏఎస్సై తిరుపతిరావు రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్ తోటి సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు , మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా సాధించిన ఘనత ఏఐటీయూసీదే

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లింపును సాధించిన ఘనత ఏఐటీయూసీదేనని, లాభాల వాటాను హక్కుగా సాధించుకోవడం చారిత్రాత్మకమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని రైటర్‌బస్తీలోని సింగరేణి సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయాన్ని శుక్రవారం కూనంనేని సందర్శించి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ కాంట్రాక్టు కారఇ్మకులకు నిర్లక్ష్యం చేసిందని, కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నా నోరు మెదపలేదన్నారు. కారఇ్మకులు కష్టించి సాధించిపెట్టిన సొమ్మును కాజేయడమే తప్ప కార్మికుల సంక్షేమాన్ని ఆ పార్టీ, యూనియన్ పట్టించుకోలేదని., ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఫలితంగానే లాభాల వాటా అమలుల్లోకి వచ్చిందని, ప్రభుత్వం విడుదల చేసిన కాంట్రాక్టు కార్మికుల వేతన జీవో 22ను సింగరేణిలో అమలు చేసే విధంగా పాలకులపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, రాజశేఖర్, కరుణాకర్‌రెడ్డి, సాంబశివరావు, గుర్తింపు సంఘం నుంచి రమణమూర్తి, క్రిష్టఫర్, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతీ వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*

అర్హత ఉన్న ప్రతీవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. సీపీఎం శాఖ మహాసభలను ఆఫీస్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను సీపీఎం సీనియర్ నాయకుడు ప్రకాష్ ఆవిష్కరించారు. అమరవీరుల చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతీ పేద కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్న వారికి ఐదు లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన 10 నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్కరికీ కూడా పెద్దవాళ్లకి ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. పెద్దలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని తల దాచుకుంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ గుడిసెలు కూల్చేసి, అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. వెంటనే పేదలకు న్యాయం చేయాలని, లేకపోతే దశల వారీగా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంంలో భూక్యా రమేష్, వీరనర్స, నందిపాటి రమేష్, కొత్తపల్లి రమేష్‌బాబు, మన్నెం జవహర్‌రెడ్డి, గడల నరసింహారావు, అన్నవరపు ఇందిరా, పద్మ, రజిత, సలీం, రసూల్, వేణు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు బాపూజీ





*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాపూజీ తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏరాపటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేశారని, దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో సత్యాగ్రహ దీక్ష చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం అని, ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఐటీ ఇన్‌స్పెక్టర్ లాల్ బాబు, కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సెర్ప్, వీవోఏలు వేతనాలు పెంచాలి

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*చుంచుపల్లి, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో సెర్ప్ పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజ్డ్ అసిస్టెంట్ వీవోఏలు సుమారు 18 వేల మంది గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం 20 ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తున్న కేవలం 5 వేలు వేతనం ఇవ్వడం దురదృష్టకరమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రజబ్‌అలీ భవన్‌లో జరిగిన




ఉమ్మడి ఖమ్మం ములుగు, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల స్థాయి వీవోఏల సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో పొదుపు సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలును ముందుకు తీసుకొని వెళ్లే వీవోఏలు శ్రమదోపిడీకి గురవుతున్నారని, సీఎం దృష్టికి వీరి సమస్యలను తీసుకెళ్లి పదోన్నతి కల్పించి వేతనం రూ.26 వేలు, పీఎఫ్, బీమా, హెల్త్ కార్డులు, ప్రతీ నెలా వేతనం, వీవోఏ అకౌంట్‌లోకి వచేనచలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నరాటి ప్రసాద్, తోట రామాంజనేయులు, వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలో స్వచ్ఛత ప్రతిజ్ఞ



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:
స్వచ్ఛత కోసం చేసే ప్రతీ పని దేశానికి సేవ చేసినట్లే అని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి పంచాయతీలోని జూనియర్ కాలేజీలో విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే పరిశుభ్రత అలవాటుగా మారాలని, మన పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్‌తో ఎకో బ్రిక్స్ తయారు చేయాలని సూచించారు. ఎంపీవో నారాయణ, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శులు కృష్ణవేణి, రాంబాబు, కళాశాల సిబ్బంది గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ, రవీంద్రబాబు, సుధాకర్, అంజనాదేవి, తిరుమల పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో బాపూజీ జయంతి



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:
కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని త్యాగం చేసి తన ఇంటిని ఉద్యమ కార్యక్రమాలకు ఉపయోగించి పేదల పక్షాన పోరాడిన పోరాట యోధుడు అని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఏపీవో పోరండ్ల రంగా, సూపరింటెండెంట్ సుధాలక్ష్మీ, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది వీరబాబు, శారద, రోహిణి, దాసు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఐటీడీఓ పీవో రాహుల్





పాల్వంచ, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:
పాల్వంచ కేటీపీఎస్ 5,6,7 దశల కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల్లో కేటీపీఎస్ నుంచి వెలువడుతున్న బూడిద వల్ల కాలుష్యం అవుతున్న ప్రదేశాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ కేటీపీఎస్ అధికారులతో ఆయా గ్రామాలను సందర్శించారు. పాల్వంచలోని కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాలైన కరకగూడెం, పుల్లాయిగూడెం, పునుకుల, సూరారం, గిరిజన గ్రామాలను సందర్శించి కేటీపీఎస్ నుంచి వెలువడుతున్న బూడిదను తరలించేందుకు ధరఖాస్తు చేసుకున్న గ్రామస్తులతో బూడిద వల్ల గ్రామంలో ఏర్పడే కాలుష్య ప్రభావం గురించి తెలుసుకున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... బూడిదను తరలించడానికి ఈ నాలుగు గ్రామాల ప్రజలు ధరఖాస్తులు సమర్పించారని, కానీ ఐటీడీఏ అధికారులు, కేటీపీఎస్ అధికారులు గ్రామస్తుల అనుభవం ఉన్న వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి కమిటీని ఏరానపటు చేరసి కమిటీ సభ్యులు ద్వారా 8 మందిని ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన యాష్‌ని తరలించడానికి, పిటీషన్ దారుల సమక్షంలో సొసైటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అది కూడా సొసైటీ సభ్యులు అధికారుల సమక్షంలో నిర్ణయం తీసుకున్న తర్వాతనే యాస్‌ని తరలించే బాధ్యతను అప్పగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, కేటీపీఎస్ సీఈ ప్రభాకర్‌రావు, కేటీపీఎస్ డీఈలు, ఏఈలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోకవర్గంలో మెజార్టీ స్థాయిలో నామినేటెడ్ పదవులు కేటాయించాలి - కాంగ్రెస్ నేత నూకల రంగారావు

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:



జిల్లాలో రానున్న నామినేటెడ్ పదవుల్లో అధిష్టానం నిర్ణయాన్ని మన్నించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీటు త్యాగం చేసి కష్టపడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు జిల్లాలో మెజార్టీ పదవులు కేటాయించాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు నూకల రంగారావు పీసీసీ అధ్యక్షుడు, సీఎం, జిల్లా మంత్రులను కోరారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ నిరంకుశ ప్రభుత్వంతో పోరాడి అనేక కేసులు ఎదుర్కొని ముఖ్యంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేసి అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, గడప గడపకు కాంగ్రెస్ మొదలైన కార్యక్రమాలు ద్వారా నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేశామన్నారు. ఈ విషయాన్నిలంటిని పరిగణలోకి తీసుకొని నియోజకవర్గంలోని కార్యకర్తలకు మెజార్టీ స్థాయిలో పదవులు ఇవ్వాలని కోరారు.

## కేటీపీఎస్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



పాల్వంచ, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:
కేటీపీఎస్ 5,6 దశల్లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీఈ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ఏడీఈ ఎస్ఈ వి.వెంకటేశ్వర్లు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్మికులు, ఇంజనీర్లు, అధికారులు బాపూజీ స్ఫూర్తితో పనిచేసి సంస్థకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయన తెలంగాణ ఆవిర్భావం కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ధర్మారావు, రామారావు, కిరణ్, భాగం రాధాకృష్ణలు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో బాపూజీ జయంతి వేడుక



ములకలపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని త్యాగం చేసి తన ఇంటిని ఉద్యమ కార్యక్రమాలకు ఉపయోగించి పేదల పక్షాన పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఆయన ఆజన్మాంతం తెలంగాణ ఆవిర్భావం కొరకు శ్రమించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహాలక్ష్మి, డిఇఇ బ్రహ్మదేవ్, ఎంపిఓ లక్ష్మయ్య, ఎఇ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సహాయకులకు శిక్షణ

ములకలపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:
మిషన్ భగీరద ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాయకులకు 4 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ పంచాయతీలోని ఒకరికి 4 దశలుగా 4 అంశాలను ట్రైనీలు మండలంలోని23 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. వీటిలో ప్రధానంగా ఎలక్ట్రికల్ మోటర్స్, ప్లమ్మింగ్, చేతిపంపుల రిపేర్లు, వాటర్ క్వాలిటీ ల్యాబ్ అంశాలపై హైదరాబాద్ నుండి వచ్చి మాస్టర్ ట్రైనర్‌లు వివరించనున్నారు. దీని వలన భవిష్యత్‌లో గ్రామ పంచాయతీలలో ఏ మంచి నీటి సమస్య గుర్తించినా సమస్యలు త్వరగా పరిష్కరించడానికి ఈ శిక్షణ ఉపయోగపడనుంది. గ్రామ సహాయకులు గ్రామాలలో పరిశుభ్రమైన నీటిని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహాలక్ష్మి, డిఇఇ బ్రహ్మదేవ్, ఎంపిఓ లక్ష్మయ్య, ఎఇ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా: కూనంనేని



కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:
మున్సిపాలిటీలోని ప్రజల అవసరాలు, సమస్యలను గురించి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 6 నుంచి 12వ వార్డుల్లో రూ.4.70 కోట్ల డీఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైన్లు, పార్కుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పూర్తి అయిన పనులకు శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ... గడిచిన పది నెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుధ్య సమస్య పరిష్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. త్వరలో మంజూరు కానున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించి గృహ వసతి కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, బోయిన విజయకుమార్, నరసింహా, నాయకులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



రుద్రంపూర్, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఏరియా జీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. బాపూజీ తెలంగాణ ఉద్యమ సహాయకుల్లో ప్రముఖుడని, స్వాతంత్ర్య ఉద్యమాల్లో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారరని, తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణపాయంగా వదిలేసి నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త అని, రాష్ట్ర్రచేనేత సహకారం రంగానికి కూడా చేశారని అన్నారు. ఆయనను అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం కోటిరెడ్డి, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు రాములు, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఉపేంద్ర బాబు, ఏజీఎం ఫైనాన్స్ హనా సుమలత, డీజీఎం శివకేశవరావు, డీజీఎం యోహాన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎన్విరానర్‌మెంట్ ఎస్వోఎం సత్యనారాయణ, డీవైపీఎం శ్రావణ్‌కుమార్, సీనియర్ పీవో మురళి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తావుర్యా, సౌజన్య, సాగర్‌లు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నేడు దివ్యాంగులకు బస్సుపాస్‌ల మేళ

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):

ఎర్రుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం దివ్యాంగులకు బస్‌పాస్‌ల మేళ నిర్వహించనున్నట్లు మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ డి.శంకర్‌రావు తెలిపారు. ఈ బస్‌పాస్‌తో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో 50శాతం రాయితీతో తెలంగాణ రాష్ట్రమంతా ప్రయాణించవచ్చునని మండలంలోని అన్ని గ్రామాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జీఓ నెంబర్ 25ను సవరించాలి

బోనకల్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 24ను సవరించ చాలని, బదిలీ అయినఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను మీడియం వారీగా లెక్కించాలని మండల విద్యాశాఖ అధికారులు దామాల పుల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దాబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ పి.గోపాల్ రావు, మండల నాయకులు చిన్న రంగారావు, ఎం.లవకుశ, ఎస్.సుజాత, పద్మావతి, నాగమణి పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ సర్వేను పరిశీలించిన డైట్ ప్రిన్సిపాల్



బోనకల్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)

ఆళ్లపాడు, చిరునోముల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మూడో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను డైట్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేందుకు బిఇడి ఛాత్రోపాధ్యాయులచే ఒక్కొక్క విద్యార్థిని ప్రత్యేక యాప్ ద్వారా పరీక్షిస్తున్నారు. ఎంపిక చేసి వాటిల్లో మూడో తరగతి చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి తగు నివేదికను రాష్ట్రానికి పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సత్యనారాయణ రాజు, ఎంఇఓ దామాల పుల్లయ్య ఉన్నారు.

## న్యాయవాది మృతికి ఫుల్‌కోర్టు రిఫరెన్స్



కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 27 - (ప్రభాతవార్త):

కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు అంకం మల్లేష్ ఆకస్మిక మృతికి సంతాప సూచికంగా శుక్రవారం ఫుల్‌కోర్టు రిఫరెన్స్ జిల్లా కోర్టు హాల్‌లో ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్టీలు వసంత్ మాట్లాడుతూ.. యుక్త వయస్సులో గుండెపోటు రావడం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. న్యాయమూర్తులు భానుమతి, బత్తుల రామారావు, సుచరిత, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ... మల్లేష్ సౌమ్యుడు మంచి వ్యక్తి అని, అతను మరణించడం బాధాకరమని ప్రగాఢ సంతాపం తెలిపారు. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఏపీపీలు పీవీడీ లక్ష్మీ, మీర్జా ఫిరదౌసీ, తోట మల్లేశ్వరరావు, రవిచంద్రులు ఉన్నారు.

## 4 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

కరకగూడెం,(ప్రభాతవార్త):

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం వాహనల తనిఖీ నిర్వహిస్తుండగా ఎల్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఆటోలో కరకగూడెం మండలం వెంకటాపురం గ్రామం నుండి 4 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తీసకొస్తుండగా పట్టుకొని ఆటోను స్టేషన్‌కు తరలించి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు..

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



మధిరరూరల్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో పత్తి, వరి పంటలను శుక్రవారం ఏడీఏ విజయ్‌చంద్ర, మధిర వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రుక్మిణి, నాగస్వామి, ఏవో డీఎన్‌కే.శ్రీనివాసరావులు పరిశీలించారు. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు పత్తిలో రసంపీల్చు పురుగులు, గులాబీ రంగు పురుగు, పిండి నల్లి కూడా ఆశించినట్లు గుర్తించారు. రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5గ్రాములు లేదా, ఇమిడాక్లోప్రిడ్ 0.3నుంచి 0.4గ్రాములు, కాపర్ ఆక్సీ క్లోరైడ్ మూడు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. గులాబీరంగు పురుగు నివారణకు వేపనూనె 1500పీపీఎం ఐదు మిల్లీలీటర్లు లేదా ప్రొఫెనోఫాస్ 2మిల్లీలీటర్లు లేదా, లాండాసైహాలేత్రిన్ 1 మిల్లీమీటరు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం వరిలో ఆకుముడత ఆశించినట్లు గమనించారు. దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాన్ ట్రా నీలిప్రోలు 0.3మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు ఎప్పటికప్పుడు పైరును గమనించుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే వీటి నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు.

## భరత్ కిడ్స్ స్కూల్లో గ్రీన్‌డే వేడుకలు



మధిరరూరల్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):

మొక్కల పెంపకం, మొక్కలు పెంచడం వల్ల కలిగే లాభాలు, భవిష్యత్‌లో మొక్కలు నిర్మూలిస్తే కలిగే నష్టాల గురించి భరత్ విద్యాసంస్థల డైరెక్టర్లు శీలం వెంకటరెడ్డి, విద్యాలతలు విద్యార్థులకు వివరించారు. శుక్రవారం స్థానిక భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్లో గ్రీన్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకుపచ్చని దుస్తులు ధరించి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమా, హైస్కూల్ ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, కె.రవీందర్‌రెడ్డి, బి.స్రవంతి, ఇన్‌ఛార్జ్ వేముల పూజిత, ధనుష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కమల్‌రాజ్

మధిరరూరల్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):



మధిర పట్టణంతోపాటు సిరిపురం గ్రామంలో మృతిచెందిన పలువురికి శుక్రవారం మాజీ జడ్పీఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ నివాళులర్పించారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో రామాల రాజశేఖర్‌రెడ్డి తండ్రి గోపాలస్వామి గత కొద్దిరోజుల క్రితం మృతిచెందగా ఆయన చిత్రపటానికి కమల్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. మధిర పట్టణంలో పల్లపోతు ప్రసాద్ మాతృమూర్తి సావిత్రి గురువారం రాత్రి మృతిచెందారు. ఆమె పార్థివ దేహానికి కమల్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మల్లూరు నర్సింహారావు మృతిచెందగా ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు బొగ్గుల భాస్కర్‌రెడ్డి, యన్నంశెట్టి అప్పారావు, చావా వేణు, కూనా నరేందర్‌రెడ్డి, కటికల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలు యువతకు ఆదర్శం

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):



దేశం కోసం యుక్తవయస్సులోనే ప్రాణత్యాగం చేసి ఉరితాడు ముద్దాడిన యోధుడు భగత్‌సింగ్ అని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని మామునూరు గ్రామంలో శుక్రవారం భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ పన్నెండేళ్ల వయస్సులోనే జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన జరుగగా ఆసంఘటన ఆయన వ్యక్తిత్వంపై పెనుప్రభావం చూపించిందన్నారు. ఆయుద్ధభూమిని ముద్దాడి అక్కడ రక్తంతో తడిసిన ఆమట్టిని తన పూజాగదిలో పెట్టుకొని నిత్యం పూజించి బ్రిటీష్ వారిపై పగ తీర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాడని పేర్కొన్నారు. నేటియువత భగత్‌సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మామునూరు గ్రామ అధ్యక్ష, కార్యదర్శులుగా మారాబత్తుల కృష్ణ, వేల్పుల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు దివ్వెల వీరాంజనేయులు, కృష్ణ, రసూల్, కుమార్, సామేల్, బాబు, కిషోర్ పాల్గొన్నారు.

## ప్రశస్త యాప్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ



ఎర్రుపాలెం, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం ఎర్రుపాలెం జడ్పీఉన్నత పాఠశాలలో ప్రశస్త యాప్‌పై శిక్షణనిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ డి.రాజశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలు వారి వైకల్యాలను జాగ్రత్తగా పరిశీలించి అక్టోబరు 26వతేదీలోపు వారి వివరాలను ప్రశస్త యాప్‌లో నమోదుచేసి దివ్యాంగుల సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి మురళీమోహన్‌రావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం నిర్దిష్ట గడువులోపు ప్రశస్త యాప్‌లో వివరాలను నిశితంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు జీఎన్.రాజు, ఆర్‌పీలు ఎస్.హన్మంతరావు, రవి, జ్యోతి, సరిత, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## భగీరథ పైపులైన్‌కు మరమ్మత్తులు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):



ఈనెల మొదటివారంలో కురిసిన అతి భారీ వర్షానికి కట్టలేరు ప్రవాహంలో వైరా నుంచి మామునూరు పేటచెరువుకు వస్తున్న మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ కొట్టుకు పోయింది. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల అధికా రులు, నాయకులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. స్పందించిన భట్టి విక్రమార్క మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ మరమ్మత్తులకు రూ.30లక్షలు మంజూరు చేయించారు. భగీరథ అధికారులు పైపులైన్‌కు మరమ్మత్తులను ప్రారంభించారు.

# సామ్రాజ్య వాధులను గడగడలాడించిన భగత్ సింగ్

## భగత్‌సింగ్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసి ఎమ్మెల్యే



*సత్తుపల్లి,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*

భారత దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటీస్ సామ్రాజ్య వాదులను గడగడలాడించి వారి గుండెల్లో నిద్రించిన విప్లవ యోధుడు భగత్ సింగ్ యువతకు స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లిలో భగత్‌సింగ్ విగ్రహ నిర్మాణానికి నిర్మాణ కమిటీ కన్వీనర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం దండు అ ధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి మాట్లాడుతూ దేశం కోసం, దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్సులోనే తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన మహోన్నత యోధుడు భగత్ సింగ్ అని, ఎంతో మంచి త్యాగధనుల త్యాగాలతో తెచ్చుకున్న స్వాతంత్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం నేటి యువతపై ఉందని ఆమె అన్నారు. భగత్ సింగ్ బాటలో నడుస్తూ దేశం కోసం, దేశ సౌభాగ్యం కోసం యువత ముందుండి పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఆ నాడు బ్రిటీష్ సామ్రాజ్య వాదం నుండి తెల్ల దొరల నుండి ఆనాడు స్వతంత్రాన్ని సాధించుకున్న మనం నేడు కార్పొరేట్ శక్తులు, మతోన్మాధులు ఏకమై దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ ఆరోపించారు. ఆయన పుట్టిన రోజునే సత్తుపల్లిలో ఏర్పాటు చేయడం, 2025 మార్చి 23న ఆయన వర్ధంతి రోజున విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఈ విగ్రహ ఆవిష్కరణకు అతిరథ మహారథులు రాన్నుట్లు దండు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సొసైటీ ఉపాధ్యక్షులు చెన్నకేశవరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, క ళాశాల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జివి. లింగారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పసుపులేటి నాగేశ్వరరావు, నాయుడు వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎన్. రామకృష్ణ, యోబు, మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ నాయకులు ఎస్‌కె రంజాన్‌బి, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పింగలి శామ్యూల్, మానుకోట ప్రసాద్, టోపి శ్రీను, దొడ్డాకులు గోపాలరావు, మారుతి బాబురావు, రజక సంఘం అధ్యక్షులు ఇరువాడ నాగభూషణం, యువజన సంఘం నాయకులు షేక్.హమీద్ తదితర యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు ఆదరణ కరువు

*కొణిజర్ల, ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా॥ బీఆర్ అంబేద్కర్ మహానీయునికి ఆదరణ కరువైంది. ఖమ్మం జిల్లా కొణిజరన్ల మండల కేంద్రంలోని ఖమ్మం నుండి అశ్వారావుపేట వెళ్ళే జాతీయ రహదారికి ప్రక్కనే బస్వాపురం ప్రధాన రింగురోడ్డు సెంటర్‌లో ప్రధాన రోడ్డుకు మూల మలుపులో డా॥ బీఆర్ మహానీయుని యొక్క విగ్రహాన్ని గత కొంతకాలం క్రితం అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ సంఘ నాయకులు ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం ఏర్పాటు సమయంలో అనేకమైనటువంటి అవరోధాలను ఇబ్బందులను అంబేద్కర్ సంఘ నాయకులు ఎదుర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఏర్పాటు చేసినటువంటి ఈ విగ్రహానికి ఆదరణ కరువైంది. విగ్రహ ఏర్పాటు చేసినప్పటికి ఆ విగ్రహం భారత రాజ్యాంగ నిర్మాతకు తగినటువంటి రూపంలో లేకపోవడం తగిన విధంగా ఏర్పాటు చేయకపోవడంతో అనేక మంది అంబేద్కర్ వాదులు ఆవేదన చెందుతున్నారు. ఈ విగ్రహాన్ని అక్కడ నుంచి కొంచెం ముందుకు జరిపి కొణిజరన్ల కేంద్రంలోని బస్వాపురం ప్రధాన రింగురోడ్డు సెంటర్‌కు జరిపి మహానీయుని యొక్క కంస్య విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అంబేద్కర్ అభిమానులు సానుభూతిపరులు కోరుతున్నారు. రోడ్డుకు పక్కకు ఉండటంతో మహానీయునని యొక్క విగ్రహం వద్ద అనేకమైనటువంటి వాహనాలు నిలుపుతూ విగ్రహం వద్ద సరైన ఆదరణ లేకపోవడంతో రక్షణ వలయం లేకపోవడంతో మహానీయునికి అవమానం జరిగే విధంగా కొందరు వ్యవహరిస్తూ అక్కడ దిమ్మెల మీద కూర్చొని నానా రకాలుగా మాట్లాడటం కనిపించింది. కనుక తక్షణమే ప్రభుత్వ ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర అభిమానులు సానుభూతిపరులు వెంటనే జోక్యం చేసుకొని తక్షణమే భారత రాజ్యాంగ నిర్మాతకు గౌరవం కల్పిస్తూ ప్రదాన సెంటర్‌లో విగ్రహాన్ని ఏర్పాటు చేసి రక్షణ వలయం ఏర్పాటుతో పాటు విద్యుత్ అలంకరణతో ఏర్పాటు చేసి మహానీయునికి గౌరవాన్ని కల్పించాలని, ఏలాంటి జాప్యం లేకుండా వెంటనే నిర్మాన ఏర్పాటున్ల ప్రారంభించాలని ప్రజలు ప్రజాస్వామ్యక వాదులు రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో కోరుతున్నారు.



# మతతత్వ విద్వేషాలతో అలజడి సృష్టిస్తున్న బీజేపీ ప్రభుత్వం

*కొణిజర్ల, ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మతతత్వ విద్వేషాలు రేపి అలజడి సృష్టిస్తుందని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నగోపతి సీపీఎం గ్రామం శాఖ మహాసభ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బండారు వీరభద్రం, లింగాల వరమ్మల అధ్యక్షతన నిర్వహించగా , మహాసభలో ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలపై మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానం మేరకు ప్రకటించిన పథకాలన్ని అమలు చేయాలని, అదే విధంగా




కేంద్ర ప్రభుత్వం మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల్లో అలజల సృష్టించాలనే ప్రయత్నాలు చేస్తుందని, అందుకు గల ప్రధాన కారణం నేడు దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులేనని, వీటిని ప్రజలు గమనించి తిప్పి కొట్టాలని, అటు నియంతృత్వ విధానాలను సీపీఎం పారీన్ట ఖండిస్తుందని కోరి, గ్రామాల్లో ఉన్న సీపీఎం పారీన్ట శాఖలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని శాఖ సభ్యులందరూ కలిసి, ప్రజలతో కలిసి వారిని సంఘటితం చేస్తూ సమిష్టికృషితో పనిచేస్తేనే పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. అనంతరం కొణిజరన్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ.... నాటి నుండి నేటి వరకు సీపీఎం పార్టీ ఎన్నో ఆటుపోటన్లను తట్టుకొని నిలబడిందని, ఎర్రగడ్డ నీడలోనే ప్రజలను సంఘటన చేసి పార్టీని పునర్ నిర్మాణానికి కృషి చేసి మొదటి స్ధానంలోకి తీసుకురావాలని, గ్రామ శాఖలో బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో బుర్రి గోనయ్యను , చిన్నగోపతి శాఖ కార్యదర్శిగా, మహిళాశాఖ కార్యదర్శిగా కురెల్లి సరోజిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభలో బోయినపల్లి శ్రీనివాసరావు, లింగాల చిన్న దానయ్య, గుడిమల్, గురుమూర్తి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సాతానిగూడెం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



*కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హూప్ వారి ద్వారా ఇమ్మానుయేలు మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్ధాపకులు జవ్వాజి జెస్సి కుమార్ పాముల పహాడ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ను శుక్రవారం





నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300ల మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు, బీపీ, షుగర్, ఎక్స్ రే, ఇసీజీ, కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ చేశారని మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో ఎక్స్‌రే, ఈసీజీ వంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్‌లు భారత, లతీఫ్, వాసవి, మనోజ్ఞ, సంపత్, ఆశ్రయం పారామెడికల్ స్టాప్, ల్యాబ్‌టెక్నీషియన్స్ కుసుమ, ఫార్మసీ స్వామి, సామియేలు, నర్సింహా, ఎక్స్‌రే విభాగంనకు చెందిన సనబేగం, రవి, సుబ్రహ్మణ్యం, కల్వరి విజయం ప్రార్దన మందిరం వ్యవస్ధాపకులు అరవ, అనసీయ గ్రేస్ ఆహ్వానించి వచ్చిన రోగులకు ఉచితంగా ఉదయం అల్పాహారం మధ్యాహ్నాం భోజనం ఏర్పాటు చేసి మండలంలోని అనేక మందికి దీవెనకరంగా జరిగించారని గ్రామస్తులు, రోగులు కొనియాడారు.

## ఆపదలో ఉన్న వారికి సహాయ అందించి ఆదుకుందాం...

*కొణిజర్ల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*

ఆపదలో ఉన్న వారికి సహాయం అందించి ఆదుకుని దేవుని దీవెనలు ఆశీర్వచనాలు పొందుకోవాలని వైరా చర్చి ఆఫ్ క్రైస్ట్‌ట మిషన్ డైరెక్టర్ డా॥ గొల్లమందల నోవా శుక్రవారం అన్నారు. ఖమ్మం మున్నేరు వరద బాధితులకు వైరా చర్చి ఆఫ్ క్రైస్ట్‌ట మిషన్ టీం వారు 3వ విడత సహాయంగా దుప్పట్లు అందించారు. ఈ సందర్బంగా డా॥ గొల్లమందల నోవా మాట్లాడుతూ... మనం చేసే సాయం కొంచెమైనా అది ఆపదలో ఉన్నవారికి చాలా పెద్దదిగా, అత్యవసరంగా ఉంటుందని, అట్టి సాయంతోనే మా కొరకు కూడా అనేకులు అండగా ఉన్నారనే మనోధైర్యంతో అడుగు ముందుకు వేయడమే కాక అట్టి వారిని వారి వారి కష్టాల నుండి బయటపడేలా చేస్తుందని తెలిపి ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారికి చేతనైన మేర సాయం అందించి వారితో మాట్లాడి మీ కొరకు మేము అండగా మేమున్నామనే ధైర్యాన్ని నింపి ఆదుకోవాలని,అట్టి సాయం ద్వారా మనం అత్యధికమైన దేవుని మేలులు, ఆశీర్వాదాలు పొందుకుంటామనే సత్యాన్ని గుర్తెరుగుటయే కాక అట్టి భాగ్యాన్ని సహాయం అందించే మనందరం కూడా పొందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా చర్చి ఆప్ క్రైస్ట్ మిషన్ టీం సభ్యులు ప్రొపెసర్ సంగసాని శ్రీనివాస్, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, ఐనాల శ్రీనివాసరావు, కాంపెల్లి సూర్య, పాపగంటి నాగేశ్వరరావు, ఇస్నేపల్లి ఏసోబు, గొల్లమందల వంశీ, పాపగంటి మోహన్‌రావు, గంధం ప్రణయ్, కోట రాకేష్, తల్లాడ గొల్లగూడెం, చిన్న మునగాలలో గల క్రీస్తు సంఘాలలోని స్త్రీలు, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

## బావ్‌సింగ్‌కు నివాళ్ళు

**కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** గోవింద్రాల గ్రామంలో హత్యకు గురైన యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ బావ్‌సింగ్ మృతదేహంపై పార్టీ జెండా కప్పి మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం నివాళులర్పించారు. బావుసింగ్‌ను హత్య చేయటం అమానుషమన్నారు .బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధై ర్యం కల్పించారు. బావ్ సింగ్ మృతి తీరనిలోటు అన్నారు. వారి సేవలు మరువలేనివని అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆలోత్ శివ, మాలోత్ బావ్‌సింగ్, దొడ్డ వేణు, వినోద్, బానోత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య సదస్సుకు తరలిన ఆర్టిజన్ కార్మికులు

**కామేపల్లి,:** హైదరాబాద్‌లో శుక్రవారం ఐఎన్టీయుసీ (327) ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో హైదరాబాద్ చైతన్య సదస్సుకు ఆర్టిజన్ కార్మికులు తరలివెళ్ళారు. జిల్లా విద్యుత్ శాఖ గెస్ట్ హౌస్ నుండి 327 యూనియన్ జిల్లా అధ్యక్షులు మందపాటి సత్యనారాయణరెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిసివిద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. తరలి వెళ్ళిన వారిలో వల్లాల యుగంధర్, జి.రాందాస్ నాయక్, విప్పా వేణుమోహన్, పెద్ది భాస్కర్, బోడ మంగ్యాజీ నాయక్, నాగేశ్వరరావు, రామకృష్ణ, సురేష్, బావుసింగ్, మంగు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి:

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, పార్టీ ముఖ్య నాయకులు ఆ మహానీయుడికి శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు,సీనియర్ పార్టీ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, బిరెడ్డి నాగచంద్రారెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో గతంలో కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందనిఆయన సేవలు నిరంతరం గుర్తుండాలని బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్ర భావితరాలకు తెలియజేసే లక్ష్యంతో వారి జయంతి, వర్ధంతి వేడుకలను గత ప్రభుత్వంలో అధికారికంగా ఘనంగా నిర్వహిస్తూ వచ్చామని తెలిపారు. మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. కన్న కల తీరకముందే తుదిశ్వాస విడిచారు. అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన బాపూజీ, బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా తన సర్వసం ధారబోసారు. తన జీవితకాలం అంతా ప్రజల కోసమే పరితపించారు. ఎన్నో ఏండ్లు జైలు జీవితం గడిపారు అని గుర్తు చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో లకారం ట్యాంక్‌బండ్‌పై వారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం కూడా హర్షనీయమని వారు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా రాష్ట్రంలోని వివిధ జిల్లా పరిషత్ పాఠశాలకు కీలక భవనాలకు వివిధ బిల్డింగ్ బ్లాక్‌లకు వారి పేరును నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్పొరేటర్ దండా జ్యోతి, అయ్యప్పరెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు సుబ్బారావు, పగడాల నరేందర్, లింగబోయిన సతీష్,లీగల్ సెల్ సుగుణరావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, నగర ప్రచార కార్యదర్శి షకీన, నగర మైనార్టీ అధ్యక్షుడు శంషుద్దీన్, 21వ డివిజన్ ఇంచార్జి షేక్ ఉస్మాన్, తోలుపునురి దానయ్యగౌడ్, అసిఫ్ మొహమ్మద్, కందాల వీరేందర్‌గౌడ్, తోడేటి లింగరాజు, మోటెకుమార్, చిలుమూరికోటి, వెంకట్, తిరుమల్, బిఎస్‌ఎన్‌రెడ్డి, పెద్ద మల్లేశం, ఎస్‌కె.మదార్, కొచ్చర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్సవేడుకలు

### ముఖ్య అతిథిగా నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



ఖమ్మం కల్చరల్,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

నగరంలో రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు లైఫ్‌టైం అజీవ్మెంట్ ఆవార్డ్స్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. సరోజినీ నాయుడు గొప్పసంఘ సంస్కర్త, గాన కోకిల, స్వతంత్ర్య సమరయోధురాలు అటువంటి వీరవనిత, దీరవనితను సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆదర్శంగా తీసుకోవాలని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ సూచించారు. సఖి జాతీయ మహిళా మండలి దేశ వ్యాప్తంగా విస్తరించిందని, జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని అర్జించిందని, పేదవారికి సహాయం చేయడమే ముఖ్య లక్ష్యంగా ముందుకు కొనసాగుతుందన్నారు. ఇప్పటికే 972 కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేశారని, భవిష్యత్తులో వృద్ధ ఆశ్రమాలను, బాలికల ఆశ్రమాలను, బాలుర ఆశ్రమాలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. సఖి జాతీయ మహిళా మండలి పేదవారికి అండగా ఉంటుందని దారిద్ర రేఖకు దిగువున ఉన్న వారిని ఆదుకుంటుదని వృద్దులను, వికలాంగులను వితంతువులను, అనాధ బాల బాలికలను ఆదుకోవడమే సఖీ జాతీయ మహిళా మండలి ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుండి మహిళలు,వివిధ రాష్ట్రాల నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. అలాగే సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు వివిధ జిల్లాల నుండి వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వరద బాధితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహాయం

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

మున్నేరు ఆకేరు నదుల ప్రవాహం వలన నష్టపోయిన ప్రజలకు సాయం అందించే ఉద్దేశ్యంతో ఖమ్మం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు వంట పాత్రలు బెడ్‌షీట్లు, చీరలు ఇతర వస్తువులు పంపిణీ చేశారు. శుక్రవారం రాజీవ్ గృహ కల్ప కాలనీలో 250 మందికి సుమారు 2లక్షల విలువగల సామాగ్రిని జిల్లా చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, కార్యదర్శి జి.సూర్యప్రకాష్‌రావు,రాష్ట్ర కమిటీ సభ్యులు సాదినేని జనార్ధన్‌రావు ఈ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కేదాసు నరసయ్య, ట్రెజరర్ గోవర్ధన్‌రావు, మల్లం అంజనేయులు,ఎన్.శ్రీనివాసరావు, సాదినేని వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, మూలగుండ్ల శ్రీహరి,జాన్ పుల్లయ్య, పి.సుధాకర్, దుర్గేష్, తాత రాఘవయ్య, కృష్ణమూర్తి, రచ్చ రామారావు, ఎల్లయ్య, జి.మోహన్‌రావు, కృష్ణయ్య, జి.నాగేశ్వరరావు, ఉప్పలయ్య, సాయికుమార్ సహకారంతో బాధితులను గుర్తించి కార్యక్రమం నిర్వహించారు.ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ఆపద సమయంలో ఆదుకున్నందుకుగాను ఆయా గ్రామస్థులు హర్షం తెలియజేశారు.

## జిల్లా ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్‌లో ఉద్యోగ ప్రకటన

ఖమ్మం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

జిల్లా ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్‌లో గల ప్రభుత్వ ఉద్యోగులు,జర్నలిస్ట్ కొరకు ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్ నందు వైద్యాదికారి (1) పోస్ట్‌ను వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా నియమించుటకు అర్హులైన అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వి.సుబ్బారావు ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులు ఎంబిబిఎస్ పూర్తి చేసి తెలంగాణ మెడికల్ బోర్డు నందు రిజిస్టర్ చేసుకొని ఉండాలని, వయస్సు 44 సంవత్సరాలు లోపు కలిగి ఉండాలని, ప్రభుత్వం ఉత్తర్వుల ననుసరించి ఎస్సీ,ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు,అంగవైకల్యం కలిగిన అభ్యర్థులకు 10 సంవత్సరాలు సడలింపు ఉంటుందని ఆయన చెప్పారు. అలాగే సెలక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు రూ.58,500/-లు పారితోషకం ఇవ్వబడును. ఈ పోస్ట్‌ను అవుట్ సోర్సింగ్ బేసిస్‌పై నియమిస్తామని తెలిపారు. కావున అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఫారంతో పాటు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌తో పాటు, ఒక సెట్ జిరాక్స్ కాఫీను తీసుకొని వచ్చేనెల 2న ఉదయం 10గంటలకు జిల్లా ఆసుపత్రి నందు హాజరు కావాలని ఆయన తెలిపారు.

# సర్కార్ సొత్తు లెక్క తేలాల్సిందే

### పైపుల మాయంపై హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ ఆగ్రహం
### మలుపు తిరుగుతున్న పైపుల మాయం వ్యవహారం
### రికార్డులు సీజ్, స్వాధీనం చేసుకున్న వరంగల్ క్వాలిటీ టీమ్
### వార్త కథనాలకు స్పందన



సత్తుపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో గత ప్రభుత్వ హయాంలో ఇంట్రా పథకం కింద ప్రజలకు త్రాగునీరు అందించాలని కోట్లాది రూపాయల విలువైన సుధాకర్ పివిసి 8,10,12,14 అంగులాల సైజు గల పైపులు ఇబ్బడి ముబ్బడిగా కంపెనీ నుండి నేరుగా ఆయా ప్రదేశాలకు రవాణా చేశారు. ఇట్టి పైపులు ఆర్ డబ్ల్యూఎస్‌శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేయించిన తరువాత మిగిలిన పైపులను ప్రభుత్వానికి స్వాధీనం చేయకుండా సంబంధిత శాఖ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా కోట్లాది రూపాయ విలువైన పైపులు ఆ నిల్వ ఉంచిన ప్రదేశం నుండి అదృశ్యమైయ్యాయని ప్రజల సమాచారంతో వార్త దినపత్రికలో ప్రచురించేంత వరకు ఆయా శాఖలు పట్టించుకోకపోవడంతో ఈ పైపుల మాయం విషయం వెలుగుచూసింది. ఈ వార్త ప్రచురించి దాదాపు 15 రోజులు దాటినప్పటికీ ఎన్ని పైపులు ఉపయోగించారు ...? ఇంకా ఎన్ని పైపులు మిగిలాయి ..? ఎన్ని పోయాయి ...? అనే విషయంపై లెక్క తేల్చడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల నుండి ఆశాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఈ పథకం కింద దాదాపు నాలుగేళ్ల క్రితం వేంసూరు మండలానికి 16 వేల పైపులు మంజూరు కాగా, మండలంలో 35 గ్రామాల్లో దాదాపు 101.594 కిలోమీటర్ల పొడవున ఈ పైప్ లైన్ వేయాల్సి ఉంది. ఈ పైపుల మూడు అడుగుల లోతు. అడుగు వెడల్పు చొప్పున యంత్రం సహాయంతో వేయాలి. ఇప్పటి వరకు 97 కిలోమీటర్లు పూర్తి కాగా, కిలోమీటరుకు 166 పైపుల చొప్పున లెక్కలు చెబుతున్నారు అధికారులు. ఈ లెక్క ప్రకారం ఇంకా నాలుగున్న కిలోమీటర్ల పొడవు వేయాల్సి ఉంది. ఈ మిగిలిన కిలోమీటర్లకు కిలోమీటరుకు 166 పైపుల చొప్పున నాలుగున్న కిలోమీటర్లకు గాను 742 పైపులు మిగిలినవి అధికారుల లెక్కల ప్రకారం ప్రభుత్వానికి స్వాధీనం చేయాల్సి ఉంది. కానీ ఈ పైపులు ఇప్పుడు 51 పైపులు మాత్రమే కనిపిస్తున్నాయి. మిగిలిన 691 పైపులు మాయమయ్యాయని అధికారులు లెక్కలను బట్టి తెలుస్తుంది. ఇన్ని పైపులు అదృశ్యమైతే ఈ పథకం వచ్చి నాలుగేళ్లయినా సర్కార్ సొత్తు స్వాధీనం చేయడంలో ఎందుకు జాప్యం జరిగిందనేది ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**రికార్డులు సీజ్, స్వాధీనం చేసుకున్న క్వాలిటీ బృంధం :**

వార్త దినపత్రికలో ఈనెల 9న కోట్ల విలువైన పైపులు మాయం. 9, తేదీన, 10వ తేదీన పైపుల అదృశ్యంపై కదిలిన యంత్రాంగం. 14వ తేదీన తేలని మాయమైన పైపుల లెక్క. అనే కథనాలు వరుసగా మూడు రోజులు పత్రికలో ప్రచురితమవడంతో గ్రామీణ నీటి పారుదలశాఖ చీఫ్‌ఇంజనీర్ హైదరాబాదు వారు స్పందించి వరంగల్ జోన్ క్వాలిటీ కంట్రోల్‌శాఖకు ఆదేశించడంతో ముగ్గురు సభ్యులు గల ఇంజనీరింగ్ బృంధం ఈఎన్‌సి ఆదేశాల మేరకు సత్తుపల్లి మండలం, రామగోవిందాపురంలో పైపులు నిల్వ చేసిన ప్రదేశాన్ని, వేంసూరు మండలంలో పైపుల నిర్మాణాలు జరిగిన ప్రదేశాలను తనిఖీలు చేశారు. అనంతరం సత్తుపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో పైపుల నిర్మాణాలకు సంబంధించిన రికార్డులను, ఎంబిలను సీజ్ చేసి స్వాధీనం చేసుకొని వరంగల్ కార్యాలయానికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇట్టి రికార్డులలో ఎన్ని కిలోమీటర్లలో పైపులు నిర్మించారు. ఎంత బిల్లు చేశారు. ఎన్ని పైపులు నిల్వ ఉన్నాయి. తదితర విషయాలను క్వాలిటీ కంట్రోల్ బృంధం సమగ్రంగా పరిశీలన చేసి నిగ్గు తేల్చనుంది.




## మహనీయులు కొండాలక్ష్మణ్‌బాపూజీ

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*



తెలంగాణ ఆత్మగౌరవం నిలిపేందుకు అహర్నిశలు కృషిచేసిన మహనీయులు కొండాలక్ష్మణ్‌బాపూజీ అని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తొలితరం ఉద్యమనేత ఆచార్య కొండాలక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీతో కలిసి క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, తెలంగాణ సాయుధపోరాటం, నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా ఆయన గొప్ప పోరాటం చేశారన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కొండాలక్ష్మణ్‌బాపూజీ చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, సీనియర్ పీవో సింగు శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, సాయిల సురేష్, రాంబాబు, రాజశేఖర్, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ ఎంసీ క్వార్టర్లకు కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోగల ఎంసీ క్వార్టర్లకు శుక్రవారం జనరల్ కౌన్సిలింగ్ ప్రక్రియను ఎంవీటీసీ కార్యాలయం నందు హౌస్‌ఎలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పీవీకాలనీ నందు 48 ఎంసీ క్వార్టర్లకుగాను 50మంది ఉద్యోగులు ధరఖాస్తు చేసుకోగా సీనియార్టీ ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించి క్వార్టర్లు కేటాయించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, ఎస్.గట్టయ్య, సీనియర్ పీవో సింగు శ్రీనివాస్, వి.రాజేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గలో హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని బుగ్గ గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈహెల్త్ క్యాంపులో డాక్టర్ శివకుమార్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ వీరాస్వామి, సూపర్వైజర్ అనసూర్య, రాంప్రసాద్, ఉమేష్, సుజాత, కౌసల్య, ప్రియాభారతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండాలక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*

స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తొలితరం ఉద్యమనేత ఆచార్య కొండాలక్ష్మణ్‌బాపూజీ సేవలు చిరస్మరణీయమని మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, సీఐ సతీష్‌కుమార్‌లు అన్నారు. మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీకోఎడ్యుకేషన్ హైస్కూలు వద్ద శుక్రవారం కొండాలక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహనీయులు, పోరాట స్ఫూర్తిదాత కొండాలక్ష్మణ్‌బాపూజీ అని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల పద్మశాలీసంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, రుద్ర నాగరాజు, మేరుగు రవీందర్, కోటా శ్రీనివాసరావు, మహేశ్వరపు రమేష్, జీవీ, జాగిరపు కనకయ్య, ఆర్.లక్ష్మినారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాండ్ల సురేష్, త్రిమూర్తులు, కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, వెంకట్రావుగౌడ్, కూరపాటి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

**- మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో..**



మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కొండాలక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, సూరింటెండెంట్ సోయం కృష్ణ, ఆర్ఐలు లీలావతి, గోపి, నరసింహారావు, గణపతి, వెంకటేశ్వర్లు, మౌలాలి, సంగీత, శ్రీనివాస్, వెంకట్, వెంకటేశ్వర్లు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**- మణుగూరు మున్సిపాలిటీలో..**

మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం కొండాలక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో..**

మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం తెలంగాణభవన్ నందు శుక్రవారం కొండాలక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ నాయకులు కుంటా లక్ష్మణ్, ముద్దంగుల కృష్ణ, నూకారపు రమేష్, సకిని బాబూరావు, నర్సయ్య, లక్ష్మణరావు, రాజారావు, ప్రసాద్, సుదావెంకటేశ్వర్లు, బోశెట్టి రవి, గుర్రం సృజన్, జక్కం రంజిత్, ఏసోబు, బోయిళ్ల రాజు, సురేష్, రాజ్‌కుమార్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పనిప్రదేశాల్లో కార్మికులపట్ల నిర్లక్ష్యం

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొంతమంది అధికారులు, కార్మికసంఘాల నాయకులు పనిప్రదేశాల్లో నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 25న కొండాపురం భూగర్భగని ఫ్యాన్ దగ్గర సెకండ్‌షిఫ్టులో విధులు నిర్వహించే కార్మిక సంఘం నాయకుడు ఎవరి అనుమతులు లేకుండానే ఓసీ-2మైన్‌కు వెళ్లడంపట్ల కార్మికులంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అండర్‌గ్రౌండ్‌మైన్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఫ్యాన్‌ద్వారా మాత్రమే ప్రాణవాయువు భూగర్భగనిలోనికి వెళుతుందని అలాంటి ఫ్యాన్ వద్ద పనిచేసే కార్మికసంఘం నాయకుడు పనిప్రదేశంలో లేకపోవడం దారుణమన్నారు. పనిప్రదేశాల్లో రాజకీయజోక్యం విపరీతంగా పెరిగిందని, కార్మికసంఘాల పెద్దల అండదండలతో కొంతమంది కార్మికులు కంపెనీ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఇటువంటి సంఘటనలు మరలా పునరావృత్తం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ప్రశస్త యాప్

**- మణుగూరు ఎంఈవో జి.స్వర్ణజ్యోతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు సంబంధించి ప్రత్యేకంగా ప్రభుత్వం ప్రశస్త యాప్‌ను ప్రవేశపెట్టిందని ఈ యాప్‌పై ఉపాధ్యాయులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని మణుగూరు ఎంఈవో జి.స్వర్ణజ్యోతి అన్నారు. ఆమె శుక్రవారం మణుగూరులో ప్రశస్త యాప్‌పై నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ యాప్‌ద్వారా దివ్యాంగ పిల్లలను స్క్రీనింగ్ పరీక్ష ద్వారా గుర్తించవచ్చు అన్నారు. ప్రతిఒక్కరు ఉపాధ్యాయులు ప్రశస్త యాప్‌పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీకోఎడ్యుకేషన్ హైస్కూలు హెచ్ఎం జి.నాగశ్రీ, ప్రత్యేక అవసరాల పిల్లల ప్రత్యేక విషయనిపుణులు ఎస్.నాగశ్రీ, వీరుశ్యామ్‌నాయక్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.



## రెగ్యూలర్ పోస్టుల్లో నియమించాలి

**- డీఎస్సీ 2008 మెరిట్**

**అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగల్ల శేషు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27 :*



2008డీఎస్సీ సెలక్టెడ్ అభ్యర్థులను కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా రెగ్యూలర్ పోస్టుల్లో నియమించాలని డీఎస్సీ 2008 మెరిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగల్ల శేషు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన శుక్రవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. 2008 డీఎస్సీ సెలక్టెడ్ అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200మంది 15సంవత్సరాల న్యాయపోరాటం తర్వాత రాష్ట్రముఖ్యమంత్రి క్యాబినెట్ సబ్‌కమిటీ నియమించి సమస్య పరిష్కారదిశగా వెళ్లడం చాలా సంతోషకరమని ప్రత్యేకంగా సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 15సంవత్సరాల తర్వాత పోస్టింగులు ఇచ్చేక్రమంలో రెగ్యూలర్ పోస్టులు కాకుండా కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం వలన నష్టపోతున్నామన్నారు. ఇప్పటికే ఆర్థికంగా సర్వీసుపరంగా సమాజంలో నిరుద్యోగులుగా మరెన్నో విధాలుగా నష్టపోయి ఉన్నామన్నారు. క్యాబినెట్ సబ్‌కమిటీ, హైకోర్టు, సుప్రీంకోర్టులు ఇచ్చిన తీర్పును అనుసరించి తమకు జరిగిన నష్టాన్ని పరిగణలోకి తీసుకొని రెగ్యూలర్ పోస్టుల్లో నియమించాలని కోరారు. కాంట్రాక్టు పద్ధతిలో బేసిక్‌పే, డీఏ చెల్లిస్తామని చెప్పడం వల్ల తమకు సంపూర్ణన్యాయం జరిగినట్లు కాదని, ఇప్పటివరకు తమకు జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని రెగ్యూలర్ ఉపాధ్యాయులుగా నియమించాలన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తర్వాత ప్రభుత్వం తమకు జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు వర్తించే బేసిక్‌పేతో కూడిన అన్నిరకాల అలవెన్సులు, ఇతరసెలవుల సదుపాయాలను కల్పించి రెగ్యూలర్ ఉపాధ్యాయులుగా నియామక పత్రాలు అందించి ఇప్పటివరకు జరిగిన అన్యాయాన్ని నష్టాన్ని గుర్తించి న్యాయం చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

*పినపాక, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)*

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 109వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రామకృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ఎంపిఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలు





ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఇల్లెందు పురపాకలక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పురపాలక కమిషనర్ యాదగిరి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలజమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యమాలే కాకుండా ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేస్తూ ప్రజా సేవలో రాణించిన మహనీయుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ అని తెలిపారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన పోరాటాలు అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు.

జీఎం కార్యాలయంలో...

జీఎం కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం ఆజీవింతం పోరాడిన సమరయోధుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుడు అని గాంధీజీని కలసి క్విట్ ఇండియా ఉద్యమంలో సైతం పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హార్టీకల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్‌బాపూజీ పేరును సైతం పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో జరిగిన రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొన్నాడని తెలిపారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం వదిలేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజీఎం ఐఈడి గిరధర్‌రావు, పర్సనల్ మేనేజర్ జీవి మోహన్‌రావు, సుధాకర్, సాయిస్వరూప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రభుత్వ ఉద్యోగాలు దాసోహం

**-గురుకులం, ఏఈఈ ఫలితాల్లో అక్కాచెల్లెల్లకు కొలువులు -పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరుగా తుమ్మలపల్లి సిస్టర్స్ -తల్లి,తండ్రుల ప్రోత్సాహంతోనే సాధించామంటున్న సిస్టర్స్ -శుభాకాంక్షలు తెలిపిని ఎమ్మెల్యే కోరం, ఛైర్మెన్ డివి**



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కృషితో నాస్తి దుర్భిక్షం,,.ప్రతిభ ఉంటే సాధించలేనిదేది లేదు..లక్షాన్ని చేధించాలనే ఆశయం ముందు ఆటంకాలు ఏవి అడ్డురావు..సంకల్పం ధృడమైనదైదే అసుకున్నది సాధించి తీరుతాం...అన్న మాటలను నిజం చేసి చూపించారు మారుమూల ప్రాంతానికి చెందిన తుమ్మలపల్లి సిస్టర్స్ లహరిప్రియ, మహతిలు ఇద్దరు అక్కాచెల్లెలు కావడం ఇరువురు ఇటీవల ప్రకటించిన గురుకులం, ఏఈఈ ఫలితాల్లో ప్రతిభను కనబరిచి కొలువులను సాధించారు. మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి ప్రసాద్,రమా దంపతుల కుమార్తెలైన లహరిప్రియ, మహతిలు చిన్నప్పటి నుంచి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువుల తల్లులుగా తమ ప్రతిభను చాటుతూ వస్తున్నారు. తమ సొంత పాఠశాలైన విశ్వశాంతి పాఠశాలలోనే విద్యను అభ్యసించిన ఇద్దరు అక్కాచెల్లెల్లు తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన పెంపకంతో చిన్నప్పటి నుంచి జీవితంలో ప్రభుత్వ కొలువులను సాధించాలని పట్టుబట్టారు. అనుకున్న లక్ష్యాన్ని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా పట్టుదలతో ఇద్దరు అక్కా చెల్లెల్లు పోటీపరీక్షలకు సన్నద్ధమై గురుకులం, ఏఈఈ కొలువుల సాధించారు. తుమ్మలపల్లి సిస్టర్స్ సాధించిన విజయాన్ని తెలుసుకున్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పురపాలక ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు శుభాకాంక్షలను తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ పిల్లలు సాధించిన విజయం పట్ల తల్లిదండ్రులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

# టిప్పర్ అసోసియోషన్‌కు సమ్మెనోటీసులు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కోయగూడెం ఉపరితలగని నుంచి టిప్పర్ల ద్వారా ఇల్లెందు, నవభారత్, బీపిఎల్ తదితర ఫ్యాక్టరీలకు బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతనాలను పెంచాలని కోరుతూ టిప్పర్ అసోసియోషన్‌కు సమ్మె నోటీసును ఇఫ్టూ ఆధ్వర్యంలో డ్రైవర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్డీ మాస్‌లైన్ అనుబంద సంస్థ మోటార్ వర్కర్స్ యూనియన్ ఇఫ్టూ ఆధ్వర్యంలో టిప్పర్ అసోసియోషన్ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారావు, వెంకటేష్‌కు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా కార్యదర్శి షేక్.యాకూబ్‌షావలి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగునంగా డ్రైవర్లకు వేతనాలను పెంచాలన్నారు. డ్రైవర్లకు వేతనాలను పెంచాలని గత ఏడు సంవత్సరాలుగా ఎదురుగూస్తున్నా ఫలితం లేదన్నారు. ఈ క్రమంలోనే డ్రైవర్ల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తప్పని సరి పరిస్థితులలో సమ్మెనోటీసును అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. టిప్పర్ అసోసియోషన్ చర్చలు జరుగుతున్నాయని కొంత సమయం ఇవ్వాలని కోరిన తరుణంలో ఇప్పటి వరకు ఆగామని ట్రాన్స్‌పోర్ట్ తిరిగి నడుస్తున్న క్రమంలో ఇప్పటి వరకు డ్రైవర్ల వేతనంపై ఎటువంటి నిర్ణయం ప్రకటించని పక్షంలో సమ్మెనోటీసును ఇవ్వాల్సి వచ్చిందన్నారు. అక్టోబర్ 11న ఏక్షణంలోలైనా సమ్మెకు వెళ్లే అవకాశం ఉన్నందున వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషయ్య, గుగులోత్ మాధార్, జాటోత్ రవిందర్, భాస్కర్, భూక్యా రామకోటి, నరసింహారావు, దేవేందర్, వెంకటేశ్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో కొండా బాపూజీ జయంతి వేడుకలు

టేకులపల్లి. ప్రభాతవార్త సెప్టెంబర్ 27:



భద్రాది కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనల దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకోని నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతీ, ఇండియాన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు గుర్రం విజయలక్ష్మి, విజయ, ఎండీఎం వర్కర్స్ సరోజ, పార్వతి,పాల్గొన్నారు.

## ప్రజలందరూ సమానమనే బోధించే విద్యా కావాలి

టేకులపల్లి. ప్రభాతవార్త సెప్టెంబర్ 27:

కుల నిర్మూలన అంశాలను పాఠ్యాంశలుగా చేర్చాలని ప్రజలందరూ సమానమనే బోధించే విద్యా కావాలని భద్రాద్రి కొత్తగూడెం పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి గణేష్ అన్నారు. టేకులపల్లి మండలంలోని మహాత్మ జ్యోతి బాపూలే స్థాపించిన సత్యశోథ సమాజ్ 152వ ఆవిరాన్భవ దినం సందర్బంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సదస్సు ఆయన మాట్లాడారు...సమాజం ఎంత అభివృద్ధి సాధిస్తున్నప్పటికి సమాజంలో ఇప్పటికి కుల వివక్షత తీవ్రంగానే ఉందని, మనుషుల మధ్య కులం పేరుతో తారతమ్యాలను సృష్టించి కొద్ది శాతం ఉన్న అగ్రకులాలు పెత్తనం చేస్తున్నాయని అన్నారు. బిజేపి వివక్షతను మరింతగా పెంచి పోషిస్తుందని ఆరోపించారు.మహత్మ జ్యోతి బాపూలే స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని పిలపునిచ్చారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజి జయంతి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియనాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్, సిలివేరు సత్యనారాయణ, పలువురు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం స్థానిక జగదాంబ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమం ప్రారంభించిన సమయంలో కేసీఆర్ జలదృశ్యాన్ని తెరాస ప్రధాన కార్యాలయానికి ఇచ్చారని ఆ వేదికగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ సమరయోదులతో ఇందిరాపార్కు వద్ద ఆ తార్వత డిల్లీలోని జంతర్‌మంతర్‌లో సత్యగ్రహం చేయడం ఆయన స్ఫూర్తికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర మంతా బస్సుయాత్ర చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీదని తెలిపారు. తెలంగాణ ఇవ్వక పోతే సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవిలాల్ నాయక్, కౌన్సిలర్ జేకే శ్రీను, శీలం రమేశ్, బావుసింగ్, యలమద్ది రవి, లాల్‌సింగ్, అబ్దుల్ నభి, గిన్నారపు రాజేశ్, హరికృష్ణ పాల్గొన్నారు.

## కేఓసీ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టు తీర్పు

టేకులపల్లి, ప్రభాతవార్త సెప్టెంబర్ 27:



కోయగూడెం ఉపరితలగని 2,3 భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి నష్టపరిహారం 6వారాలలో చెల్లించాలని హైకోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. .. హైకోర్టు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని తీర్పు ఇవ్వడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.2008 సంవత్సరంలో సింగరణి సంస్థ కోయగూడెం ఓసీ 2 ఫిట్ 2,3 కోసం ఎటువంటి సష్ట పరిహారం పునరావాసం చెల్లించకుండా గిరిజనులకు సాగుభూములు 750 ఎకరాలు సేకరించిందని తెలిపారు.గిరిజనుల సాగుభూములు నష్టపరిహారం, పునరావాసం ఇవ్వాలని సీపీఎం అనేక ఆందోళనా పోరాటాలు నిర్వహించామని అన్నారు. అధికారులు న్యాయం చేయకపోవడం ద్వారా 2008లో హైకోర్టును ఆశ్రయించామని, 2012 సంవత్సరంలో నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టు తీర్పు చెప్పందని తెలిపారు. అప్పుడు సింగరేణి రెవెన్యూ అధికారులు పునరావాసంగా నామమాత్రపు పరిహారం ఇచ్చి, భూమి నష్టపరిహారం ఇవ్వకపోవడం వలన మళ్ళి 2016 సంవత్సరంలో భూమికి బదులు నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించామన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా న్యాయం పోరాటం నేడు గెలిచిందన్నారు. ఇప్పటికైనా సింగరేణి రెవెన్యూ అధికారులు షెడ్యూల్ 5ఏరియాలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనులు కు నష్టపరిహారం చెల్లించి జీవనాధారం చూపించాలని డిమాండ్ చేశారు.ఒక వైపు న్యాయ పోరాటం మరోవైపు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వాసితుల సమస్యల పరిష్కరించాలని కాలుష్యం నివారించాలని, ఓసీ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని పోరాటాలు నిర్వహించి విజయం సాధించామన్నారు. ఈ పోరాటం సందర్బంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ మంత్రి ఎంపీ మిడియం బాబురావు, హైకోర్టు రిటైర్డ జడ్జి చంద్రకుమార్ నిర్వసిత గ్రామాలలో చైతన్య పాతయాత్ర నిర్వహించారని అన్నారు.

## సిరిపురం ఎస్బిఐ బ్రాంచ్ లో చోరీకి యత్నం




*మధిర సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*
మధిర పట్టణంలో ఉన్న ఎస్బీఐ సిరిపురం బ్రాంచ్ బ్యాంకులో శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు చోరీకి యత్నం చేశారు. వెనక వైపున ఇనుప గ్రిల్స్‌కు ఉన్న తాళాలను కట్‌చేసి లోపలికి వెళ్లిన వారు లాకర్లను తెరిచేందుకు ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఈ ప్రయత్నంలో ఎటువంటి బ్యాంకుకు సంబంధించిన నగదు గాని విలువైన వస్తువులు గాని అపహరణలకు గురికాక పోవడం గమనార్హం. దొంగలు బ్యాంకులో ప్రయత్నం చేస్తున్న క్రమంలో బ్యాంకుల ఆధ్వర్యంలో తొలగించే సందర్భంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించబడిన వ్యవస్థ ఉండడంతో అలారం మోగడం, సంకేతాలను బ్యాంకు మేనేజర్‌కు ముఖ్య అధికారులకు వెళ్లడంతో శుక్రవారం తెల్లవారుజామున బ్యాంకుకు చేరుకున్న బ్యాంక్ మేనేజర్ ఇతర యంత్రాంగం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ఎన్.సంధ్య అదనపు ఎస్సై తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. విషయాన్ని మధిర సీఐడీ మధు, వైరా ఏసీపి రెహమాన్‌కు సమాచారం అందించిన నేపథ్యంలో కొంత సమయం తర్వాత బ్యాంకు వద్దకు చేరుకున్న ఏసీపీ రహమాన్ బ్యాంకులో జరిగిని పరిస్థితులను పరిశీలించారు. క్లూస్ టీం కు సమాచారం అందించి సీసీ కెమెరాపుటేజ్ ఇతర ఆధారాలను సేకరించారు. బ్యాంకులో ఎటువంటి నగదు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురికాబడలేదని బ్యాంక్ మేనేజర్ ఉమేష్‌కుమార్ యాదవ్ పోలీస్ అధికారులకు వివరించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ వెల్లడించారు. ఈ సంఘటనలో పాల్గొన్న నిందితులు ముసుగు, చేతులకు గ్లౌజులు ధరించి ఉన్నట్లు సీసీ కెమెరా పుటేజీలలో నమోదు కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రత చర్యలతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పటిష్టం చేయడం జరిగిందని, నేరస్తులు అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిరలో చోరీకి యత్నించడంపై నూతన దర్యాప్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మధిరలో ముగ్గురు ఆర్యవైశ్యుల మృతి
## అనారోగ్య గుండెపోటు కారాణాలు

*మధిర సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*
మధిర పట్టణంలో గురువారం సాయంత్రం నుండి శుక్రవారం ఉదయం




వరకు ముగ్గురు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వారు మృతి చెందారు. పట్టణంలోని స్వాతి ఎలక్ట్రికల్స్ యజమానులైన పల్లపోతు ప్రసాద్‌రావు, రవి మాతృమూర్తి పల్లపోతు సావిత్రమ్మ(85) గుండెపోటుకు గురై గురువారం సాయంత్రం మృతి చెందింది. అలాగే స్వర్గీయ కాజా సత్యం సతీమణి కాజా రాజ్యలక్ష్మి (92) అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. వీరి పార్థీవదేహాలను సందర్శించి నివాళులర్పించి ఇంటికి చేరుకున్న ఇదే సామాజిక వర్గానకి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు చిన్నం నరసింహారావు (67) స్నానానికి బాత్రూంకి వెళ్తూ గుండెపోటుకు గురై కుప్పకూలి శ్వాస విడిచారు. పై ఇరువురు వృద్ధాప్యంతో అనారోగ్యమునకు గురై మృతి చెందగా, చిన్నం నరసింహారావు క్షణాల వ్యవధిలో మాట్లాడుకుంటూ ఇం ట్లోకి వెళ్లిన వ్యక్తి ఆకస్మిక మృతి చెందిన తీరు ఆ కుటుంబంలో విషాద ఛాయలను నింపాయి. ఆర్యవైశ్య సామాజిక వర్గంలో 24 గంటల వ్యవది.లో ముగ్గురు మృతి చెందడం గమనార్హం వీరి పార్థివ దేహాలను ఆర్యవైశ్య ప్రముఖులు పట్ణణానికి చెందిన తెలుగుదేశం, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు ప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

**కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** మద్యం మత్తులో పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బండిపాడు గ్రామంలో చోటు చేసుకుంది ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు కురసం ఎర్రయ్య (50) జీవితం మీద విరక్తి చెంది మద్యం మత్తులో పురుగుమందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు.

## కాంటిజెంటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*
వ్యవసాయ యూనివర్శిటీ, హెచ్ఆర్ఎస్‌లో పనిచేస్తున్న కాంటిజెంటీ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియుఎ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జునరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనివర్శిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ డైలీవేజ్, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ తదితర క్యాడర్‌లలోని ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. జీవోనెంబర్ 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, పదేళ్ళు దాటికి కార్మికులకు టైమ్‌స్కేల్ వర్కర్‌లుగా గుర్తించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలపై 28న కలెక్టరేట్ ఎదురుగా జరగే ధర్నాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సత్యనారాయణ, రమణ, గంగ, నిరోష, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## కళాబృందాన్ని అభినందించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*
ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయం కొరకు మూర్తజా కళాబృందం సాంస్కృతిక కళా ప్రదర్శన చేస్తూ విరాళాలు సేకరిస్తున్న బృందాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జారె మాట్లాడుతూ కళాబృందానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వరద బాదితులను ఆదుకోవడానికి తన 2నెలల జీతం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించానని అలాగే మరొక నెల జీతం నియజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల చికిత్సకోసం ఉపయోగిస్తానని అన్నారు. ప్లేబ్యాక్ టు సొసైటీ అనే నినాదం నియోజకవర్గ ప్రజలు ఆచరించాలని అన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళా ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే పచ్చ జెండా ఊపి ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాబృంద సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## గోవింద్రాలలో యువకుడు దారుణ హత్య

*కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*
దివ్యాంగ గిరిజన యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల




కథనం మేరకు ఇలా ఉన్నాయి... ఆలోత్ బావ్‌సింగ్ (జగన్) (32) దివ్యాంగుడు. తల్లిదండ్రులు లేకపోవడంతో తన అక్క దగ్గర ఉంటూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే బావ్‌సింగ్ గ్రామ శివారులో హత్యకు గురైనట్లు స్థానికులు శుక్రవారం ఉదయం గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు బావ్‌సింగ్‌ను కొట్టి చంపినట్లు అనుమానిస్తున్నారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి వుంది. కాగా ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని అక్క మంగ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సంఘటన స్దలాన్ని సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై బి.సాయికుమార్, పోలీసులు సందర్శించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బావ్‌సింగ్‌ను హత్య చేసిన వారి ఆచూకీని గుర్తించేందుకు చర్యలను వేగవంతం చేసినటున్ల తెలిపారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## పేద విద్యార్థిని చదువుకు సాయి ప్రసాద్ శాస్త్రీచేయూత

*దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్,27,ప్రభాతవార్త*
;గత విద్యాసంవత్సరం దమ్మపేట పాఠశాలలో పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పైచదువుల కొరకు ఆర్దిక స్థోమత లేక ఇంటి వద్ద ఉంటున్న విషయాన్ని విద్యా కమిటి చైర్మన్ పాకనాటి శ్రీను ద్వారా విషయం తెలుసుకున్న నవతెలంగాణ రిపోర్టర్ చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి నిరుపేద విద్యార్థిని ఆర్దిక ఇబ్బందులతో చదువు ఆగకూడదు అన్న మంచి ఉద్దేశ్యంతో తక్షణం స్పందించి తన తల్లి దండ్రులైన చామర్తి పుండరీ కాక్ష శాస్త్రీ,వెంకట రమణమ్మ గార్ల పేరున ఆవిధ్యార్థినికి చదువుకు చేయుతను అందించారు. విద్యా కమిటి చైర్మన్ పాకనాటి శ్రీను అశ్వారావుపేట జూనియర్ కళాశాలలో చేర్పించారు. ఆమె చదువుకు ఆర్దిక చేయుతను అందించి సాయి మంచి మనస్సును చాటుకున్నారు. పేద విద్యార్దిని పైచదువులకు సహయ సహకారాలు అందించిన సాయి ప్రసాద్ శాస్త్రీని పలువురు గ్రామ పెద్దలు అభినందించారు. విద్యార్దిని చదువుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తున్న సాయి ప్రసాద్ శాస్త్రీని విద్యార్ధిని, విద్యా కమిటి చైర్మన్ పాకనాటి శ్రీను కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి



*దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత రాకముందే మేల్కొని హామీలు అమలు చేయాలన్నారు. ఒక్క ఆర్‌టిసి ఉచిత బస్ ప్రయాణం తప్ప ఆరు గ్యారెంటీలలో ఏమీ అమలు జరగడం లేదన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలని, రైతుభరోసా రూ.15వేలు ఇవ్వాలని, ప్రతీనెల మహిళకు రూ.2500లు ఇవ్వాలని, పోడుభూములన్నింటికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కామ్రేడ్ సిపిఎం జాతీయ నాయకులు సీతారాం ఏచూరికి నివాళులు అర్పించారు. ఏచూరి ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. ఇదిలా ఉండగా సిపిఎం పట్టణ కార్యదర్శిగా కొప్పుల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భోగ్యం నర్సింహారావు, సేలం శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, దండు శ్రీనివాసరావు, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సాహితి సదస్సుకు ప్రభాకరాచార్యులకు ఆహ్వానం

*అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*
వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆంధ్ర కళావేదిక ఖతార్ ఆధ్వర్యంలో దోహ నగరంలో నిర్వహిస్తున్న 9వ ప్రపంచ తెలుగు సాహితి సదస్సుకు అశ్వారావుపేటకు చెందిన సాహితీవేత్త, సినారె అవార్డు గ్రహీత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులకు



ఆహ్వానం అందింది. ఈ మేరకు సదస్సు సంచాలకులు రాధిక మంగిపూడి నుండి సమాచారాన్ని అందుకున్నట్లు ప్రభాకరాచార్యులు తెలిపారు. నవంబర్ 22,23 తేదీలలో దోహాలోని ఎంఐఇఎస్‌పిపి యూనివర్శిటీ ఆడిటోరియంలో జరిగే ఈ సదస్సులో తెలుగు సాహితీ వనంలో వ్యంజకాలు అను అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. దేశ విదేశాల నుండి సాహితీవేత్తలు హాజరయ్యే ప్రతిష్ఠాత్మకమైన ఈ సదస్సులో ప్రభాకరాచార్యులకు అవకాశం రావడం పట్ల పట్టణ ప్రముఖులు, సాహితీ వేత్తలు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి



వైరా, సెప్టెంబర్27,(ప్రభాతవార్త):

వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్వర్గీయ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరావుకి వినతిపత్రం అందించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరణ నిరహార దీక్ష చేసి అశువులు బాసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని అటువంటి మహానీయులు తొలగించడం బాధాకరమని పేరు మార్పును పున: పరిశీలన చేయాలని అన్నారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికి రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఒకరిని స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మాగాంధి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావిభారత పౌరులకు తెలియజెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యధావిదిగా ఉంచుటకు ప్రభుత్వం పునరాలోచించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, కెవి.సుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాదరావు, వజినేపల్లి చక్రవర్తి, కొల్లా రాంబాబు, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రమణ, ఎంద్రపుడి శంకర్, కొమిరిశెట్టి శ్రీధర్, కొప్పురావూరి శబరినాథ్, మిట్టపల్లి నాగేశ్వరరావు, వజినేపల్లి రమణ, దాసపాటి రవి, రాయల నారాయణరావు, తాటికొండ రాము, కొత్తూరి రమణ, పెనుగొండ రామారావు, దొడ్డా సుధాకర్, గ్రంధి లక్ష్మీనర్సయ్య, మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి నర్సింహారావు, రాయల ప్రసాద్, రంగా రమేష్, కొనతం రాజారావు, సముద్రాల మురళి, తెల్లాకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ నుండి కుట్టుమిషన్ వితరణ

వైరా, సెప్టెంబర్27,(ప్రభాతవార్త):



వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 5వ వార్డు కౌన్సిలర్ లయన్ మాదినేని సునీత సహకారంతో మునగంటి రమ అనే నిరుపేద మహిళకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా వైరా సాయిబాబా మందిరంలో శుక్రవారం కుట్టుమిషన్ అందించారు. కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ వైరా లయన్స్‌క్లబ్ నుండి అనేక మందికి కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు జీవనోపాధి కోసం కుట్టుమిషన్‌లు అందించామని తెలిపారు. సంవత్సరాల కాలంలో క్లబ్ నుండి దాదాపు 180కి పైగా కుట్టుమిషన్‌లు మహిళలకు అందించామని తెలిపారు. మహిళలకు కుటుంబ పోషణ కోసం క్లబ్ ద్వారా అందించిన మిషన్‌లను ఉపయోగించుకుంటున్నారని సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్‌దాస్, చెరుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించాన వ్యవసాయ శాఖ అధికారులు

మధిర సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

ఇల్లెందులపాడుగ్రామంలో పత్తి , వరి పంటలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర మధిర పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రుక్మిణి , నాగస్వాతి వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. కురిసినటువంటి అధిక వర్షాలకు ప్రత్తిలో రసం పీల్చు పురుగులు, గులాబీ రంగు పురుగు ఆశించానట్లు గుర్తించారు. పిండి నల్లి కూడా ఉన్నట్లు గమనించారు. రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 నుంచి 0.4 గ్రాములు లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటిలో స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

## విద్యార్థులకు 1098 పట్ల అవగాహన



కారేపల్లి,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

మిషన్ వాత్సల్యంలో భాగంగా విద్యార్థినులు ఆపద సమయంలో ఆదుకునే క్రమంలో 1098 ఫోన్ చేయాలనని సూచిస్తూ శుక్రవారం కారేపల్లి కస్తూర్బి గాంధీ విద్యాలయంలో అవగాహన కల్పించారు. విద్యార్థులచే మానవహారం ఫోన్ నెంబర్ ఆకారంలో నిర్వహించారు. అదే విధంగా 2వ రోజు విద్యార్థినులతో మాట్లాడించడం, 3వ రోజు ప్రతిజ్ఞ, 4వ రోజు నసెఫ్ ఆన్ సేఫ్ గుడ్ టచ్, బ్యాడ్ టస్‌పై విద్యార్థినులకు అవగాహణ కల్పించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ, సౌజన్య మాట్లాడుతూ.... అనారోగ్యంతో ఉన్న వివక్షతకు గురైన పిల్లలను చూసిన నిరాశ్రయులైన పిల్లలను చూసినా ఇంటి నుండి పారిపోయినా... లేదా తప్పిపోయిన పిల్లలను చూసినా... శారీరక, హార్దిక, లైంగిక దోపిడికి గురవుతున్న పిల్లలను చూసినా బాల్య వివాహాల గురించి తెలిసిన బాల కార్మికులను చూసినా... ప్రమాదాల బారిన పడి సహాయ సహకారాలు అందక ఇబ్బంది పడుతున్న పిల్లలను చూసినా... ఇరుగుపొరుగు బడిలో, బయట వారి వేధింపులకు అసభ్య ప్రవర్తన గురించి తెలిపిన లేదా వినిన ఆలస్యం చేయకుండా ఉచిత ఫోన్ సేవ నెంబర్ 1098కి ఫోన్ చేయడం మరవొద్దని విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం విజయలక్ష్మి, ఎం స్వాతి, ఏకె కవిత, జి అన్నపూర్ణ, సీహెచ్ ఝాన్సీ, ఎండి షాహిన్, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కారేపల్లి,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతితి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీవో రవిప్రసాద్, సిబ్బంది బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిజాం నిరంకువ పాలనకు, రజాకార్లకు వ్యతిరేకంగా తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువురు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొసం తొలి, మలి దశ ఉద్యమాలలో పాల్గొన్న ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోన పంచాయితీ కార్యదర్శులు, పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి 9వ తేదీ వరకు ఓపన్ టెన్తు, ఇంటర్ పరీక్షలు
## - జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:

వచ్చే నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఓపెన్ టెన్తు, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చేనెల 3వ తేదీనుంచి 9వ తేదీ వరకు థియరీ పరీక్షలు, 16 నుంచి 23వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పదో తరగతిలో 596 మంది, ఇంటర్‌లో 631 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. జిల్లాలోని ఓపెన్ టెన్తు, ఇంటర్ పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఆయా మండలాల్లోని ఓపెన్ ఇంటర్, ఓపెన్ టెన్తు పరీక్షా కేంద్రాలను ఆయా మండలాల తహసీల్దార్లు విధిగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మద్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో వెంకటేశ్వర చారీ, డీఐవో వెంకటేశ్వరరావు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బాధ్యతలు చేపట్టిన ఎంపీవో రవిప్రసాద్

కారేపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



కారేపల్లి మండల ఎంపీవోగా రవిప్రసాద్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. చింతకాని మండలం నుండి కారేపల్లికి బదిలీపై రాగా కారేపల్లి ఎంపీవో పర్వీన్ కైసర్ బదిలీపై చింతకాని వెళ్ళారు. కాగా విధుల్లో చేరిన మొదటి రోజే గ్రామ పంచాయితీ సిబ్బందితో మండల కార్యాలయ ప్రాంగణంలో రహదారికి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు నరికించి, చెత్త పొదలను తొలగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... పంచాయితీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు సమయపాలన పాటించి గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.

## .దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ



కారేపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని దివ్యాంగ కుటుంబాలకు శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్ బియ్యం,పప్పులు, నూనెలు వంటి నిత్యావసరాలుతో పాటు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... కారేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో సమస్యలు ఉన్న వారికి, నిరుపేదలకు, వృద్దులకు, దివ్యాంగులకు తనకు చేతనైనంత మేర ఆర్ధికంగా వస్తు రూపేణా వారికి ఏదో ఒక రకంగా సహాయం చేస్తున్నానని తెలిపారు. ఎవరైనా తమకు ఉన్నతంలో సహాయం చేసినప్పుడు ఆ సహాయం పొందిన వ్యక్తుల కళ్ళల్లో మెరిసే ఆనందం స్వయంగా అనుభవించాలి తప్ప చెబితే తీరేది కాదన్నారు. తమకు నిత్యావసరాలు అందజేసిన గౌసుద్దీన్‌కు మంచి మనసున్న మహారాజు అని, ఆయన నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దివ్యాంగులు మైనార్టీ నేత గౌసుద్దీన్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి కలియులాన్ల ఖాన్ చందునాయక్, సద్దాం హుస్సేన్, ఈ రోజజు ముస్తాక్ దివ్యాంగుల టగరు రామారావు, జర్నీ, సాయిలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల పీఆర్టీయు అధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి

కారేపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



సింగరేణి మండల పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదరఉ్శులుగా బాలిని వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింగరేణి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి ఉన్నత పాఠశాల ఆవరణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు, రాష్ట్ర బాద్యులు గుత్తా శ్రీనివాసరావుల సమక్షంలో ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి వ్యవహరించగా సభ్యులందరూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అద్యక్షులుగా బాలిని వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వి మంగీలాల్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎ శంకర్, ఉపాధ్యక్షులుగా ఎల్ సాంబశివరావు, మహిలా ఉపాధ్యక్షురాలిగా ఆర్ అపర్ణ, మహిళా కార్యదర్శిగా బి కమల, కార్యదర్వులుగా ఎండి జాకిర్, బాబా సత్యనారాయణ, చంద్రశేఖర్, రాందేవ్, ఆర్ చెన్నయ్యులు ఎన్నికైయ్యారు.

## మాదిగల ఆత్మగౌరవ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి



*తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

అక్టోబర్ 5వ తేదీన మండల కేంద్రమైన తల్లాడలో జరిగే మాదిగల ఆత్మగౌరవ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన తల్లాడలో నూతన అంబేద్కర్ భవన్‌లో ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో దళిత, బలహీన వర్గాల హక్కుల సాధనకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారెల్లి వెంకటేశ్వర్లు, మేడి సీతారాములు, కొండూరు కిరణ్, అద్దంకి వెంకటేశ్వర్లు, కాంపాటి శశి, నాగేశ్వరరావు, మాగంటి శ్రీను, వడ్ల వెంకట రత్నం, తేళ్ళూరి తేజ, కత్తి శివ, ఎక్కిరాల నాగరాజు, ఎక్కిరాల యోహాను, సలిగంజి శ్రీనివాసరావు, ఆదూరి రవి, ఆదూరి సుధాకర్, ఆదూరి బాబు, ఆదూరి రైనా, పాపకంటి భాను తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు ఆరోగ్య వైద్య పరీక్షలు



*తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ గ్రామపంచాయితీ నందు పనిచేయుచున్న మల్టీపర్పస్ వర్కర్లకు వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, మేజర్ పంచాయితీ ఈఓ కృష్ణారావు, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, ఎఎన్ఎంలు నిర్మలకుమారి, పంచాయితీ సిబ్బంది వేలాద్రి, చాంద్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతులు జ్యోతీరావు ఫూలే, సావిత్రి ఫూలే



*తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో జ్యోతీరావు ఫూలే, సావిత్రి ఫూలే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారు చేసిన పోరాటాలను గుర్తు చేస్తూ వారి ఆదర్శబాటలో మనమంతా ముందుకు సాగటంపై వారికి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నతనేయులు, వెంకటి కుమారి, నరేష్, అనిల్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాత అమ్మవారి పంచలోహ విగ్రహం ఊరేగింపు



*కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

శ్రీదేవీ నవరాత్రుల సందర్భంగా కల్లూరు మండలం కిష్టయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలో తూముల శ్రీనివాసరావు, పోలోజు గోపాచారి ఆధ్వర్యంలో దుర్గా మాత అమ్మవారి పంచలోహ విగ్రహానికి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా విరాళాలు చెల్లించిన వారి గృహాలు తీసుకువెళ్ళి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు గృహంలో మరియు మరి కొంత మంది ముఖ్య నాయకులు గృహంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నేడు వీరబ్రహ్మేంద్ర నగర్ ఆలయంలో దసరా అమ్మవారి నవరాత్రుల సందర్భంగా మండపానికి చేర్చడం జరుగుతుందని వీరబ్రహ్మేంద్ర నగర్ కాలనీ వాసులు తెలిపారు.

## మూడు జిల్లాల విఓఏల ఉపాధ్యక్షులుగా నాగమణి



*కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన వేము నాగమణి విఓఏల జిల్లా ఉపాధ్యక్షులుగా, వెన్నవల్లి గ్రామానికి చెందిన షహనాజ్ బేగంలను కార్యవర్గ సభ్యులుగా ఖమ్మం, కొత్తగూడెం, ములుగు జిల్లాలకు శుక్రవారం కొత్తగూడెంలో జరిగిన విఓఏల సమావేశంలో ఏకగ్రీవం ఎన్నికలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును వారిని అభినందించారు. ఈ సందర్భంగా నాగమణి, షహనాజ్ బేగంలు మాట్లాడుతూ విఓఏల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషిచేసేందుకు పనిచేస్తామని తెలిపారు.

## పంటలను పరిశీలించిన సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు

*కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



మండల పరిధిలోని బత్తులపల్లి ఇరిగేషన్ ప్రాజెక్ట్ క్రింద సాగు చేస్తున్న పంటలను శుక్రవారం సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు వి.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా పడిన వర్షాల వలన ఎటువంటి పంటలు ఎండిపోవడం జరగలేదని, బత్తులపల్లి ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు ఇంకో 4-5 రోజుల్లో పూర్తి చేయకపోతే పంటలు దెబ్బతనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల వ్యవసాయ అధికారి ఎం. రూప, బత్తులపల్లి ఏఈఓ కె. వెంకట రమణ, కొర్ర నరసింహ, గుగులోతు రాంబాబు, తల్లపురెడ్డి శివ, రామకృష్ణారెడ్డి, అవులూరి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారి

*కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

కల్లూరులోని ఆరోగ్య ప్రాంతీయ వైద్యశాలను జిల్లా సమన్వయ అధికారి రాజశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ, పారిశుద్ధ్యాన్ని పరిశీలించడం, సిబ్బందితో సమీక్షా సమావేశం, భోజనం పరిశీలించడం, రోగులకు అందుతున్న వైద్యం తీరును, ఇన్‌పేషెంట్లు, అవుట్ పేషెంట్లు రికార్డుల తనిఖీలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు రమేష్, ఎల్.డిసి. మధు,నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

*పెనుబల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నందు కొండా లక్ష్మణ్ చిత్రపటానికి ఎంపిడిఓ అన్నపూర్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి కొండా లక్ష్మణ్ బాపూజి అందించిన సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయంలోని ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వైద్యశాలలకు సిఫారసు చేయవద్దు - అదనపు కలెక్టర్



*పెనుబల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

సాధ్యమైనంత వరకు రోగులకు ప్రభుత్వ వైద్యశాలల్లోనే వైద్యం అందించాలని, ప్రైవేట్ వైద్యశాలలకు సిఫారసు చేయవద్దని, వైద్యపరీక్షలు కూడా ప్రభుత్వాసుపత్రిలోనే నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్రీజ వైద్యులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని, లంకాసాగర్ పిహెచ్‌సిను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని రక్తపరీక్షా కేంద్రాన్ని, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను అడిగి రికార్డులను పరిశీలించారు. అనంతరం లంకాసాగర్ పిహెచ్‌సిను సందర్శించి వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం నుండి ఆసుపత్రికి ఫండ్ రావడం లేదని ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళగా త్వరలో రూ. 2 లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, ఎంపిఓ ఉపేంద్రయ్య, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ సొసైటి అధ్యక్షులుగా శీలం శ్రీనివాసరెడ్డి

*పెనుబల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ సొసైటి పెనుబల్లి మండల అధ్యక్షులుగా చింతగూడెం గ్రామానికి చెందిన శీలం శ్రీనివాసరెడ్డిని ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుగులోత్ భావ్‌సింగ్ నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటువంటి సమాచారాన్ని అవసరమైన వారికి ఇప్పించడానికి సహాయపడతాని తెలిపారు.






నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ప్రశస్త యాప్ ద్వారా దివ్యాంగులందరినీ గుర్తించాలి



*చండ్రుగొండ, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*

అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రశస్త యాప్ పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండలంలో నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో చండ్రుగొండ హైస్కూల్‌లో జరుగుతున్న శిక్షణ కేంద్రాన్ని జిల్లా కో ఆర్డినేటర్ సైదులు శుక్రవారం సందర్శించి మాట్లాడారు. ఈ యాప్ ద్వారా జిల్లాలోని దివ్యాంగులు అందరినీ గుర్తించాలని, తద్వారా వారికి అందే ప్రభుత్వ సదుపాయాలను దివ్యాంగ పరికరాలు, ఉపకరణాలును, వారికి అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ యాప్ ద్వారా దివ్యాంగులను గుర్తించడంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని అన్నారు. ఈ నెల 26 నుంచి వచ్చేనెల 26వ తేదీ వరకు 19 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న విద్యార్థులందరికీ, 60 అంశాలపై ప్రాథమిక సర్వే నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ సతీష్, మండల విద్యాధికారి సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్ వాజిద్, సూర్య, భవాని, శుభాకర్, శంకర్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పర్యటించిన డీపీవో, డీఎల్‌పీవోలు



*చుంచుపల్లి, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీ ఇంక్లైన్, రుద్రంపూర్ పంచాయతీల్లో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, డీఎల్‌పీవో వెంకటరమణలు పర్యటించారు. ఆయా పంచాయతీల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంతకు ముందు చేపట్టిన మునగ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మానవహారం చేయించి విద్యార్థులకు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వారి ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, విజయలక్ష్మీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞానయాత్రలు ఎంతో ఉపయోగపడతాయి

### -జెడ్పీ సిఇవో దీక్షరైనా



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని జెడ్పీ సిఇవో దీక్షరైనా వెల్లడించారు. చరిత్ర పట్ల విద్యార్థులకు సంపూర్ణమైన అవగాహన ఉండాలని, అంతటి పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు విజ్ఞాన, విహార యాత్రలు చేపట్టాలని అన్నారు. చరిత్ర పట్ల అవగాహనతోనే అభివృద్ధి సాకారమౌతుందని అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన యాత్రలో భాగంగా స్థానిక బౌద్దస్థూపంను సందర్శించారు. బౌద్ధస్థూపంకు సంబంధించిన చరిత్రక విశేషాలను జిల్లా పర్యాటకశాఖ అధికారి బి.సుమన్‌చక్రవర్తి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరదల వలన దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులు చేపట్టండి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

వర్షాలు వరదల వలన దెబ్బతిన్న రహదారులను వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులతో వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలను చేపట్టిన వెన్నపూసల సీతారాములును మండల సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నాయకుల బృందం కల్సి పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందచేసారు. అంతకు ముందు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వెన్నపూసల సీతారాములుకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, కట్టెకోల వెంకన్న, పగిడికత్తుల నాగేశ్వరరావు, కోడూరి వెంకటాచారీ, కొత్తూరి వెంకటాచారీ, మన్నె లింగారావు, రావెళ్ళ అజయ్‌కుమార్, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సీడ్‌బాల్స్ తయారీని విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*



వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ ప్రసిడెంట్ ఆర్.రవిచంద్రన్ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ కోసం ఈ నెల 28వ తేదీన నేలకొండపల్లి నందు చేపట్టిన సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, జిల్లా ప్రధాన న్యామూర్తి గుంతా రాజగోపాల్ విచ్చేయనున్నారని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీడ్‌బాల్ ఇంచార్జ్ రేగూరి హనుమంతరావు శుక్రవారం నేలకొండపల్లిలో విలేకరులకు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ ప్రసిడెంట్ ఆర్.రవిచంద్రన్ ఆదేశాల మేరకు జిల్లాలో 10లోలు సీడ్ బాల్స్ తయారు అవుతుందని, ఇందులో 50 క్లబ్స్ పాల్గొంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ గుమ్మడివల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండకు ఢిల్లీ పోలీసులు

### - మండల మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలికి కోర్టు నోటీసు



*చండ్రుగొండ, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*

మండల మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు తంబళ్ల సీతమ్మకు ఢిల్లీ కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ క్రమంలో అక్కడి ఏఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం చండ్రుగొండ పీఎస్‌ను సందర్శించారు. సీతమ్మ అందుబాటులో లేకపోవడంతో స్థానికులతో లిఖిత పూర్వకంగా లేఖ తీసుకొని ఢిల్లీ పోలీసులు తిరిగి వెళ్లిపోయారు. 2005-06లో ఉమ్మడి మండల సమైక్యకు రాష్ట్రీయ మహిళా కోష్ పథకంలో భాగంగా రూ.50 లక్షలు రుణాలు ఇచ్చారు. అయితే అందులో రూ.37 లక్షలు వరకు మహిళా సంఘాలు అప్పట్లో తిరిగి చెల్లించారు. మిగిలిన రూ.13 లక్షలు రుణం మిగులు చెల్లించాల్సి ఉంది. అప్పటి నుంచి ఆ రుణబకాయిలు వడ్డీ రూపంలో మళ్లీ రూ.47 లక్షలకు చేరింది. ఈ చెల్లింపుల అంశంపై ఢిల్లీ కోర్టులో కేసు నడుస్తుంది. దీంతో అక్కడి కోర్టు సమైక్య మాజీ అధ్యక్షురాలైన సీతమ్మకు సమన్లు జారీ చేసింది. అక్టోబర్ నెల 18వ తేదీలోపు ఈ రుణ మొత్తం చెల్లించాలని ఆ నోటీసులో కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఉపాధ్యాయ రేషనలైజేషన్ మార్గదర్శకాలలో మార్పు చేయాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ రేషనలైజేషన్ మార్గదర్శకాలలో మార్పు చేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి నందు మండల పిఆర్‌టియు శాఖ సర్వసభ్య సమావేశం మండల పిఆర్‌టియు అధ్యక్షుడు టి.రత్నకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యలమద్ది వెంకటేవ్వర్లు మాట్లాడుతూ జివో 25 ప్రకారం ప్రాథమిక పాఠశాలలో 60మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 90 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలలో 220మంది విద్యార్థులకు 7గురు ఉపాధ్యాయులు ఉండే విధంగా సర్దుబాటు చేయాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే విధంగా విద్యాశాఖ చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మండల పిఆర్‌టియు కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కట్టా శేఖర్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, హరిత, రమేష్, శ్రీనివాసరావు, సురేష్, జాన్సీ, మంగమ్మ, కోమలి, శారద, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పై సిపిఎం శ్రేణులు ఉద్యమించాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యల పై పార్టీ శ్రేణులు ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు పట్టణ సిపిఎం పార్టీ ఒకటవ, రెండవ శాఖల మహసభలు జరిగాయి. తొలుత సిపిఎం పార్టీ జండాను ఆపార్టీ సీనియర్ నాయకుడు సూదుల గురవయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమైనాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆయన అన్నారు. రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయలేదని ఆయన చెప్పారు. వరదల వలన పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని ఆయన చెప్పారు. అనంతరం నేలకొండపల్లి పట్టణ సిపిఎం ఒకటవ శాఖ కార్యదర్శిగా కేవి చారి, రెండవ శాఖ కార్యదర్శిగా కూచిపూడి శ్రీదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, వల్లంచెట్ల భాస్కరరావు, కోడూరి వెంకటాచారీ, కూచిపూడి శ్రీదేవి, కేవి చారి, మన్నె లింగారావు, తెల్లమేకల శేషుబాబు, రావెళ్ళ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత పునరావాసానికి ప్రణాళిక బద్దంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్లు త్వరితగతిన అందించేందుకు కార్యచరణ**

**స్వయంఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థిక తోడ్పాటు**

**వరద సహాయక చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ ఫాధర్‌లతో సమావేశం**

*ఖమ్మం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*

వరద బాధితుల పునరావాసానికి ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్‌తో కలిసి వరద సహాయక పునరావాస చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ, ఖమ్మం ఫాధర్‌లతో సమావేశం నిర్వహించారు. ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యలో డిఎస్‌ఎస్‌ఎస్‌కే సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన వరద సహాయక



చర్యల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. వరదల నేపధ్యంలో ఇంకా చేయాల్సి న పనులు, సహాయం ఏమైనా ఉంటే తెలియజేయాలని డిఎస్‌ఎస్‌ఎస్‌కే సొసైటీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్దరణకు జిల్లా అధికార యంత్రాంగం స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా,వేగవంతంగా పూర్తి చేశాయన్నారు. గంటల వ్యవదిలో కుంభవృష్టి వర్షం వల్ల మున్నేరు నదికి గతంలో ఎన్నడూ లేనంతగా భారీగా వరదలు వచ్చాయని, తక్కువ నష్టాలతో అధిగమించామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టి దిశగా పునరావాస చర్యలు తీసుకుంటామని దీనికి డిఎస్‌ఎస్‌ఎస్‌కె సొసైటీ సహకారం అవసరమని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో దాదాపు 10వేలకు పైగా కుటుంబాలకు వరదల వల్ల నష్టం జరిగిందని, ముందస్తుగా బాధితులకు అవసరమైన విద్య, రెవిన్యూ, మొదలగు సర్టిఫికెట్లు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. వరద బాధితులకు ఉపాధి కల్పనకు వివిధ ప్రభుత్వపథకాలలో ప్రాధాన్యత కల్పిస్తూ స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు చిన్న, చిన్న వ్యాపారాల నిర్వహణ వంటి అంశాలలో వరద బాధితులకు అవసరమైన శిక్షణ కల్పించేందుకు డిఎస్‌ఎస్‌ఎస్‌కె సొసైటీ సహకరించాలని, భవిష్యత్తులో వచ్చే వరదల వల్ల నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాధర్ సురేష్, ఖమ్మం మేత్రాసన గురువులు ఫాధర్ అమల్, ఫాదర్ సెల్విన్,ఫాదర్ తప్పేట శౌరీ, ఫాదర్ సుధాకర్, ఫాదర్ బత్తుల జయరాజు, ఫాదర్ ఐసక్, ఫాదర్ గోరంట్ల చార్లెస్, మదర్‌థెరిస్సా సిస్టర్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్స వమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్స వమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములైన పొడిచేటి రామభద్రాచార్యులు, అమరవాది మధులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సే నపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# సున్నంబట్టి ప్రజలకు పునరావాసం కల్పించాలి

**-సీపీయం పార్టీ నాయకులు**

**మిడియం బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రతి సంవత్స రం గోదావరి వరదలకు ముంపుకు గురవుతున్న సున్నంబట్టి గ్రామ ప్రజలకు ప్రభుత్వం పునరావాసం కల్పించాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు మిడియం బాబురావు, సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ సున్నంబట్టి శాఖ 8వ మహాసభ సీతారాంఏచూరి నగర్‌లో జుంజురి గణపతి ప్రాంగణంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యుడు యానబోయిన వెంకటనర్స య్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముందుగా మాజీ పార్లమెంట్ సభ్యుడు మిడియం బాబురావు పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన శాఖ మహాసభలో వారు మాట్లాడుతూ ... గోదావరి పరివాహక గ్రామమైన సున్నంబట్టి గ్రామం ప్రతి సంవత్స రం వరద ముప్పుకు గురై గ్రామప్రజలు ఆర్థికంగా కష్టనష్టాలు పడుతున్నారని, సున్నంబట్టితో పాటు ఎం.కాశీనగరం, ఎల్.ఎన్.రావుపేట ప్రాంత ప్రజలకు కూడా పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సీతారామప్రాజెక్టు, సీతమ్మసాగర్ వల్ల నష్టపోయిన రైతులకు, ప్రజలకు 2013 భూ సేకరణ చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, ఆర్ఎన్ఆర్ ప్యాకేజీని పరిగణలోకి తీసుకోవాలని, ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న ప్యాకేజీ నష్టపోతున్న రైతులకు, ప్రజలకు ఎటువంటి ఉపయోగకరంగా లేదని వారన్నారు. అలాగే సీపీయం పార్టీకు, దుమ్ముగూడెం మండలంలో పూర్వవైభవం తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, ప్రభాకర్, బంటు శ్రీను, రాంబాబు, సతీష్, వెంకట్‌రావు, నాగరాజు, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు అభినందనీయం

**-ఐటీడీఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతిరోజు భక్తులు వస్తూ ఉంటారని, అటువంటి భద్రాచలాన్ని పరిశుభ్రత విషయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి.రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ సేవలో భాగంగా గ్రామపంచాయతీ పరిశుభ్రత కార్మికుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. భద్రాచలంలో ప్రతి సంవత్స రం గోదావరి నిమజ్జనం చేయడానికి వినాయక ప్రతిమలు వస్తూ ఉంటాయని, అలాగే బ్రహ్మోత్స వాలు, ముక్కోటి, సీతారామచంద్రస్వామి కళ్యాణము వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయము, సాయంత్రము పరిశుభ్రత విషయంలో మంచి జాగ్రత్తలు తీసుకొని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించి, భద్రాచలం పట్టణం శుభ్రంగా ఉండేలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. భద్రాచలం పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్లు, సఫాయి పనులు చేసే వర్కర్లు, ప్లంబర్లు అందరూ కలిసి 320 మంది బాధ్యతగా పనులు చేస్తున్నారని, పంచాయతీ సిబ్బంది కూడా ఉదయం సాయంత్రం వర్కర్ల యొక్క పర్యవేక్షణ పగటిబందీగా నిర్వహిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో పనిచేసి భద్రాచలం పట్టణాన్ని నందనవనంగా శుభ్రంగా ఉండే విధంగా వర్కర్లు కంకణం కట్టుకోని బాధ్యతగా తమ విథధులు నిర్వహించాలని అన్నారు. రాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లల్ని ఆరోగ్యంగా రక్షించుకోవాలంటే భద్రాచలం పట్టణం కలుషితం కాకుండా చూడాలని, మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్నా పట్టణ వీధులు సుచి శుభ్రతతో ఉండాలని, అన్నారు. అనంతరం సఫాయి వర్కర్లకు సేఫ్టీ మెటీరియల్‌తో పాటు ఇంటికి అవసరమయ్యే కాస్మోటిక్ వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఐటీసీ వావ్ సంస్థ కోఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్లు సౌజన్య, రాజేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన రాహుల్ విద్యార్థులు

*చర్ల, ప్రభాతవార్త :*



కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రకాశం స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో చర్ల మండలంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. అండర్ -17 బాలుర విభాగంలో 800ల మీటర్ల పరుగు పందెంలో 9వ తరగతి చదువుతున్న పీ.కృష్ణచైతన్య జిల్లాలో ద్వితీయ స్థానం సాధించగా, పదవ తరగతి చదువుతున్న కే.మనోహర్ 200ల మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థాయంలో గెలుపొందాడు. అలాగే అండర్ 17 బాలికల విభాగంలో 9వ తరగతి చదువుతున్న కొట్టే జెస్విని 3000 మీటర్ల నడకలో జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించింది. ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్, జిల్లా స్థాయిలో గెలుపొందిన రాహుల్ విద్యార్థులను రాహుల్ విద్యాలయం చైర్మన్ డా.డీ.ఎన్.కుమార్, డా.ప్రతిభ, ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టీవీపీసీ శాస్త్రీలతో పాటు ప్రిన్సి పల్ వర్మరాజు, ఉపాధ్యాయులుఎం.వీల్ నరసింహారావు, జీ.పీ.రామారావు, బీ.క్రాంతికుమార్, ఎస్కే ఉస్మాన్, బోసుబాబు, శెట్టి సునీత, కే.ప్రదీప్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు అభినందించారు.

# ప్రజల పక్షాన పోరాడాలి

*సారపాక, ప్రభాతవార్త :*

సీపీయం పార్టీ శాఖ మహాసభలు ఆ పార్టీ సారపాకలోని సుందరయ్యనగర్‌లో జరగగా కార్యదర్శిలుగా ఎస్కే అభిధా, కనకం వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ముందుగా సీనియర్ నాయకుడు ఎస్కే జాన్‌మియా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. నూతన కమిటీ సభ్యులు నిత్య ప్రజల తరుపున పోరాటాలు, ఉద్యమాలు నడిపించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పానినేని సరోజన, కౌవులూరి నాగమణి, విలాసాగర్ రజిని, దుద్దుకూరి పుష్ప, మీనా, ఎంకమ్మ, ఎస్కే జానీమియా, పీ.చందర్‌రావు, ఎస్కే పాషా, బత్తుల గోపాల్‌రావు, హుస్సేన్, బత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.